ఆంధ్రపత్రికలో
ప్రతి ఆదివారము
ప్రచురించుచున్న
మహాభారతము
తప్పక చదవండి!

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 47 సంచిక 106

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం 16-7-1960 x x x THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

మృదువైన చర్మమునకు
ఫెస్టివల్
సూపర్ సాండల్
టాల్కం పౌడర్
మురళీ ట్రేడర్స్ మదరాసు 21

తెలంగాణాలోవలె ఆంధ్రలో కూడ రక్షిత కౌలుదార్ల సృష్టి

1960 ఏప్రిల్‌కు పూర్వం ఆరేళ్లుగా భూమిని కౌలుకు చేస్తున్నవారందరికీ రక్షణ

కౌలు భూమికి పరిమితి నిర్ణయం: శాసనసభలో బిల్లు ప్రతిపాదన

దేవాదాయ భూములమినహాయింపు సమస్య పరిశీలనకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాద్, జులై 15: రాష్ట్ర శాసనసభలో ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడు ప్రతిపాదించిన కౌలుదారీ బిల్లు ప్రకారం, ఇంతవరకూ తెలంగాణాలో ఉన్న రక్షిత కౌలుదారీ పద్ధతి ఆంధ్ర ప్రాంతంలో కూడా అమలులోకి వస్తుంది. 1960 ఏప్రిల్‌కు పూర్వం 6 సంవత్సరాలుగా భూమిని కౌలుకు తీసుకున్నవారందరినీ రక్షితకౌలుదార్లని నిర్వచనం చేశారు.

కౌలుకుతీసుకున్న భూమిలో పండే మొత్తంపంటలో—నీటిపారుదల సౌకర్యంవున్న భూమిఅయితే నాలుగోవంతూ, మూడుపాగు భూమిఅయితే ఐదోవంతూ భూస్వామికి ఇవ్వాలని ఈ బిల్లులో పేర్కొన్నారు.

కౌలుకు తీసుకునే భూమి మూడు కుటుంబకమతాలను మించరాదని, కౌలుకాలం ఇకనుంచీ ఆరేళ్లు ఉంటుందని ఉదహరించారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు వర్తించే కౌలుదారీ బిల్లుపై ఇవాళ శాసనసభలో చర్చ ప్రారంభమైంది.

బిల్లును ప్రతిపాదిస్తూ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఇకముందు కౌలుకాలం కనీసం 6 సంవత్సరాలు వుంటుందనీ, స్వంతసేద్యం కోసం తీసుకుంటే తప్పతిరిగి వ్రాసుకునే కౌలు కాలం కూడా 6 ఏళ్లు వుంటుందని చెప్పారు. కౌలుక్రింద వుండే భూమి మూడు కుటుంబకమతాలకు మించి వుండకూడదని కూడా చెప్పారు.

కౌలుదారు భూస్వామికి చెల్లించే మొత్తం పంటలో (1) నీటిపారుదల సౌకర్యాలు వున్న భూమి విషయంలో 25% (2) మూడుపాగు భూముల విషయంలో 20% గా నిర్ణయించారు.

ఆంధ్రప్రాంతంలో రక్షిత కౌలుదార్లు లేరు. ఈ రకము కౌలుదార్లు తెలంగాణా ప్రాంతంలో వున్నారు. ఈ బిల్లుద్వారా 'రక్షిత కౌలుదారీ' పద్ధతి ఆంధ్రలో కూడా అమల్లోకి వస్తుంది. 1960 ఏప్రిల్ ఒకటికి పూర్వం వరసగా 6 సంవత్సరాలుభూమిని కౌలుకు చేస్తున్నవారిని 'రక్షితకౌలుదారుగా' నిర్వచనం చేశారు. అయితే ఈ కౌలుదారు మూడు కుటుంబకమతాలకు మంచిభూమి వున్నవ్యక్తికి చెందిన భూమిలోవుండి వుండాలి.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసులు రిజర్వేషన్ సర్టిఫికేటు ఇచ్చిన 30 రోజులు దరిమిలా రక్షిత కౌలుదారుకు భూమిపైన యాజమాన్యము లభిస్తుంది. క్లయిములు చేసుకొనుటకు విస్తృతమైన విధానమును ఏర్పాటుచేశారు.

భూమిపై యాజమాన్యము లభించిన రక్షిత కౌలుదారు భూస్వామికి (ఎ) మెరక భూమికి శిస్తుకు 15 రెట్లు (బి) మాగాణికి 8 రెట్లు (సి) ఇతర మార్గాల ద్వారా సాగు అయ్యే భూములకు 6 రెట్లు ధర క్రింద చెల్లించవలసి వుంటుంది. భూస్వామి చేసిన అభివృద్ధి పనులకుగాను రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు నిర్ణయించిన మొత్తమును రక్షిత కౌలుదారు చెల్లించవలసి వుంది.

ఈబిల్లు మరణశాసనం కేంద్రప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము, సైనిక సంస్థలు కౌలుకు తీసుకునే భూములకు వర్తించవు.

వాణిజ్య సంస్థల కోసం కౌలుకు తీసుకునే భూములకు, వాణిజ్య పంట పండించేభూములకు ఇజారా తీసుకున్న పట్టాదారులకుకూడా ఈబిల్లు వర్తించదు.

ఉపముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు: "కౌలుదారీ విషయంలో ఈ క్రింద సుదీర్ఘమైన కొన్ని ప్రాంతాల సభ్యులకు బిల్లు సరళులు తృప్తికరముగానే వచ్చినవి. 'ఇది పేద రాష్ట్రము గాదు, కాబట్టి కౌలుకు తీసుకున్నవారి పక్షమున మేము ఈ తరహా జోక్యం చేసుకోవలసి వచ్చు' సభ్యులు చేసిన సూచనలను సెలెక్టు కమిటీదశలో పరిశీలిస్తాము.

చర్చసందర్భమున భూస్వామికి కౌలుదారు చెల్లించవలసిన మొత్తాన్ని మూడుపాగు కొంతమంది సమర్థించారు. కొంతమంది అది చాలా తక్కువ అని భావించారు. భూమిసారంలోను, వ్యవసాయ ఖర్చుల విషయంలోనూ ప్రాంతానికి, ప్రాంతానికి తేడావుంటుందనీ రాయలసీమలాంటి ప్రాంతాలలో మొత్తం పంటలో 50:50 వుండటం అవసరమని కొందరు సభ్యులు సూచించారు.

కమ్యూనిస్టు సభ్యులు, కొంతమంది కాంగ్రెసు సభ్యులు 'రక్షిత కౌలుదారునికి స్పష్టమైన నిర్వచనం చేయాలని చెప్పారు. స్వంత సేద్యమునకు తీసుకోవచ్చునే పరతు కౌలుదార్లకు వ్యతిరేకముగా ఉపయోగపడుతుందని చెప్పారు.

మంత్రివర్గ ఉపసంఘం

హైదరాబాద్, జులై 15: ఇవాళ ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి శాసనసభలో ప్రతిపాదించిన కౌలుదారీ బిల్లునుండి దేవాలయాలు, ధర్మాదాయాలకు చెందిన భూములనుమినహాయించుటకు ఉద్యోగులతో ఒకసంఘమును రాష్ట్ర మంత్రివర్గమువారు ఏర్పాటు చేశారు.

ఈసంఘంలో రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ కె. ఎస్. అనంతరామన్, ధర్మాదాయాలకమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య తెలంగాణా ధర్మాదాయాల డైరెక్టరు రాజా త్ర్యంబక్ లాల్ సభ్యులుగా వున్నారు,

శాసనసభముందువున్న ఈ బిల్లునుండి దేవాలయ, ధర్మాదాయభూములను మినహాయించకపోతే వీని నిర్వహణ సౌష్టవముగావుండదని ప్రభుత్వానికి అనేకవిజ్ఞప్తులు వచ్చాయి. ఈసంఘంవారు సెలెక్టు కమిటీ దశలో తమ నివేదికను సమర్పిస్తారు.

కౌలుదార్లు, రైతులకు రక్షణ

హైదరాబాద్, జులై 15: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఇవాళ మద్రాసు కౌలుదార్లు, రైతుల రక్షణచట్టం సవరణ బిల్లును ఆమోదించారు:

ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రతిపాదించిన ఈ బిల్లుద్వారా ఈ చట్టము అమలును 1961 అక్టోబరు 7 వరకు పొడిగించ బడుతున్నది.

బిల్లును ప్రతిపాదిస్తూ తెలంగాణాలో వలెగాక ఆంధ్రలో అనేక తరహాల ఎస్టేట్లు వున్నాయని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఇంకా ప్రభుత్వం వారిస్వాధీనము కావలసిన ఎస్టేట్లువున్నాయి. అందువలన ఈచట్టం అమలును మరొకసంవత్సరంపాటు పొడిగించవలసి వచ్చింది.

సభవారు చట్టము అమలును ఒకసంవత్సరంపాటు పొడిగిస్తూ ఉపముఖ్యమంత్రి ప్రతిపాదించిన సవరణను ఆమోదించారు.



సమ్మె విఫలంకాగా ప్రభుత్వంతో రాజీబేరాలు

పరువుపోకుండా బయటపడాలని కార్మిక నాయకుల తాపత్రయం

న్యూఢిల్లీ, జులై 15: కేంద్ర ఉద్యోగుల సమ్మె విరమింపజేసే వుద్దేశంతో కొందరు కార్మిక నాయకులు తమలోతాము సంప్రతింపులు సాగించి కేంద్ర మంత్రులతో కూడా నిన్న మాటాడి చూచారు. ప్రభుత్వం క్రిమశిక్షణ చర్యలు పరమిస్తే సమ్మెను నిలిపివేసే అవకాశం కనిపిస్తున్నది.

రైల్వే పనివారల సమాఖ్య నాయకుడు శ్రీ గురుస్వామి నేడు మద్రాసు నుంచి వచ్చారు. మంత్రులను ఇవాళ కలుసుకుంటారు. ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా కూడా నేడు ఇక్కడికి వస్తారు. శ్రీ మెహతా, శ్రీ యస్. జి. గోరే బొంబాయిలో జైలులోవున్న సంయుక్త కార్యాచరణ సమితి సభ్యులను కొందరిని కలుసుకుని మాట్లాడారు. ఇక్కడ జైలులోవున్న శ్రీ ఆంజనేయులను (సమితిసభ్యుడు) కూడా కలుసుకోవాలని తంతితపాలా సిబ్బందిసంఘ నాయకులు ప్రయత్నిస్తున్నారు.

దక్షిణరైల్వే సిబ్బంది సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఆనంద నంబియారు కేంద్రరైల్వే కార్మిక మంత్రులతో నిన్న చర్చలు జరిపారు. శ్రీ గురుస్వామికూడా నిన్న శ్రీ నంబియారుతోను, శ్రీ రాజ బహదూర్ గౌడ్‌తోను సంప్రతించారు.

సమ్మెలో పాల్గొన్న వారిని తొలగించటం, హింసించటం ఇతర క్రమశిక్షణ చర్యలు తీసుకోవటం వంటివి జరగనివ్వమని హామీని స్తే సమ్మెను విరమింపజేయటానికి సమితి సభ్యులను వొప్పిస్తామని కొందరు ప్రభుత్వానికి సూచించారని, ఇంకా ఆప్రయత్నంలోనే వున్నారనీ తెలుస్తున్నది.

శ్రీ ఫిరోజ్ గాంధి గతవారంలో సమ్మె నాయకులకు కేంద్రమంత్రుల ఆమోదంతో సూచించివున్న త్రైమాత్ర పథకం ఇంకా అలాగే నిలిచివున్నదని తెలిసింది.

అయితే ఇప్పటికి సమ్మెచేసిన సిబ్బందిపై తీసుకున్న చర్యలను రద్దుచేయటం జరగదని, అయితే ఆయా శాఖలు దేశీయాంగశాఖతో సంప్రతించి ప్రతిఒక్క సమ్మెదారుపైనా తీసుకున్న చర్యల విషయమై తిరిగి నిర్ణయం మార్చుకోవచ్చునని విన వచ్చింది. పైగా ప్రభుత్వం మొత్తం మీద న్యాయంగానే వ్యవహరిస్తుందని అధికార ప్రతినిధి అన్నారు.

వాసవాదా విజ్ఞప్తి

జేయరనుగాను, ఇక అలస్యం లేకుండాను, సమ్మెను ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కార్మికవర్గ క్షేమం ఆలోచించి ఉపసంహరించటం మంచిదో కాదో ఒక్కసారి ఆలోచించుకోవలసిందిగా శ్రీ గురుస్వామికి రైల్వే పనివారల

(4 వ పేజీ చూడుము)

శాసనసభ్యులపై రాజాజీ దూషణ విచారణార్హం

సభాపతి తీర్పు: శాసనసభ హక్కుల సంఘం పరిశీలించాలని నిర్ణయం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, జులై 15: కాంగ్రెసు శాసనసభ్యులగురించి శ్రీమాన్ సి. రాజగోపాలాచారి చండీఘర్‌లో చేసిన ప్రసంగం తమ హక్కులకు భంగకరమంటూ పలుగురు ఆంధ్ర కాంగ్రెసు శాసనసభ్యులు చేస్తున్న వాదన సరియైనదనటానికి తగు ఆధారాలు కన్పిస్తున్నందున, ఈ సమస్యను బాగా పరిశీలించి, దర్యాప్తుచేసి నివేదిక సమర్పించటానికై సభా హక్కుల సంఘానికి సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నివేదించారు.

సభాపతి ఇచ్చిన తీర్పులో ఇలా వున్నది.

చండీఘర్‌లో శ్రీ రాజాజీ మార్చి 24 తేదీన చేసిన ప్రసంగం 26 తేదీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురితమైనది. ఆప్రసంగంలో శ్రీ రాజాజీ ఇలాఅన్నట్లు వెలువడింది:

(1) శాసనసభలలో కాంగ్రెసు ప్రతినిధులు, ఏ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు అయినా నిర్బంధంలో వుంచమని ఆదేశించటానికి తిరిగిన అర్హతలుగల వ్యక్తులు.

(2) వారికి సరియైన జీవనోపాధి మార్గాలంటూ లేవు.

రెండు కొటేషనులూ స్వతంత్రమైనవి. విడివిడిగా అర్థం ఇవ్వగలవి. మొదటి దానిఅర్థం వారు నేరస్థులనీ, లేదా అలవాటుగా నేరాలు చేసేవారని, కనుక వారిని ఫస్టుక్లాసు మేజస్ట్రేటు నిర్బంధంలో వుంచవలసిందిగా ఆదేశించవచ్చని. రెండవదానిఅర్థం: ఎలా వారు జీవిస్తున్నారు? అనే ప్రశ్న వేయించుకోదగ్గ వారని (అనగా, గౌరవప్రదమగు రాబడి మార్గాలు లేవని.)

ఇవి నిస్సందేహంగా అసభ్యమైన ఆరోపణలు, అవమానకరమైన తిట్లు. ఇవి దేశంలో కాంగ్రెసు టికెట్టుపై ఎన్నికయిన శాసనసభ్యులందరికీ వర్తిస్తాయి. ఈ ఆరోపణలు కల్పితము, దురుద్దేశంతో చేయబడినట్టివి.

మొదటిప్రశ్న ఏమంటే, అసలు శ్రీ రాజాజీ ఈమాటలు అన్నారా? అని వుంటికపోతే ఆసంగతి పత్రికల్లో మళ్ళీ ప్రకటింపజేశారా? లేదు. పోనీ కనీసం ఇప్పుడయినా ఇలా అన్నమాట నిజమేనా? అని అడగగా, ఆమాటలు అనలేదని చెప్పనూలేదు. పైగా తాము ఏదో ఛలోక్తి విసిరామంటూ గౌరవప్రదమయిన వృత్తి ఉద్యోగాలులేని వ్యక్తులను మేజస్ట్రేటు నిర్బంధంలో వుంచమని ఆదేశించటానికి అధికారమిచ్చే నిబంధనలు శిక్షాస్మృతిలో మాడమనికూడా సూచించారట్ అయితే ఆఛలోక్తి ఏమిటో వివరించలేదు.

ఇంతకూ ఆవార్త పంపిన విలేఖరిగాని ఆ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకులుగాని రాజాజీవంటి పెద్దవారిని అపహాస్యం చేయాలన్న తలంపు కలిగివున్నట్లు అనుకోవటానికి వీలులేదు. కనుక ఆయన ఆమాటలు అన్నట్టే భావించాలి.

రెండోప్రశ్న: రాజాజీ అన్న మాటలు ఆంధ్ర కాంగ్రెసు శాసనసభ్యుల హక్కులకు, సభా హక్కులకు భంగకరమా కాదా? రాజాజీ భారతదేశంలోని శాసనసభలు అన్న మాట వాడారుకాబట్టి ఆంధ్ర కాంగ్రెసు శాసన సభ్యులకు కూడా వర్తిస్తుంది.

ప్రస్తుతం ఈశాసనసభలో కాంగ్రెసు సభ్యులు గుర్తుతెలియని చౌకబారు మనుష్యులు కాదు. వారు సభలో సభ్యులు వారికి స్థానాలు కేటాయించారు. రోజూ తమ పార్లమెంటరీ కార్యక్రమం సాగించుకుంటూ వున్నారు. వారికి పేర్లు చిరునామాలు, వున్నాయి ఆసంగతి అందరికీ తెలుసు

శ్రీ మే రచించిన పార్లమెంటరీ ప్రాక్టీసు-16వ ముద్రణ-42 పుటలో పార్లమెంటరీ సౌకర్యం గురించిన స్పష్టమయిన వివరణ వున్నది. శ్రీ గుర్లా నాసు

4 వ పేజీ చూడుము)

భాయీనాబ్
WOOLLENS
"ఉన్ని దుస్తులు ఎండాకాలంలో కొనాలి; శీతాకాలంలో వేసుకోవాలి: ముందు జాగ్రత్త అవసరం."

ప్రధాని నెహ్రూ అస్సాం పర్యటన

న్యూఢిల్లీ, జులై 14: ప్రధాని శ్రీ నెహ్రూ అస్సాంకు జులై 17 ఉదయం బయలుదేరుతారు. అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో 8 దినాలు పర్యటించదలచారు. జులై 20 తేదీ ఢిల్లీకి తిరిగి వస్తారు. శ్రీ నెహ్రూ వెంట శ్రీమతి ఇందిరా గాంధీ ప్రత్యేకంగా ఆయా ప్రాంతాల్లో పర్యటించదలచుకున్నారు.

బెల్జియంతో కాంగో తెగతెంపులు

కల్లోలాన్ని అణచడానికి నేడే సమితి సేనల రాక

మండలి తీర్మానానికి బ్రసెల్స్ ఆమోదం

బ్రసెల్స్, జులై 15: బెల్జియంతో కాంగోసంబంధాలు తెంచుకొన్నదని కాంగో ప్రధాని శ్రీ లుముంబా బెల్జియం ప్రభుత్వానికి తెలియజేశాడు. బెల్జియం పార్లమెంటు సమావేశంలో విదేశాంగమంత్రి శ్రీ పిరారీ విగ్నీ మాట్లాడుతూ, బెల్జియంతో సంబంధాలు తెంచుకొన్నట్లు కాంగో ప్రధాని శ్రీ పాట్రిస్ లుముంబా ఉత్తరం వ్రాశారన్నారు.

కాంగో రిపబ్లిక్‌నుంచి బెల్జియం తన సేనలను ఉపసంహరించాలని భద్రతామండలి చేసిన తీర్మానాన్ని తాము ఆమోదించినట్టు కాంగో ప్రభుత్వానికి బెల్జియం ప్రభుత్వం తెలియపరిచింది. మండలి తీర్మానాన్ని కాంగోప్రభుత్వం మూడా ఆమోదించడం అవసరమని నొక్కి చెప్పింది.

బెల్జియం ఫిర్యాదు

కాంగోలో బెల్జియన్ జాతీయులపై జరిగిన ఘోరకృత్యాలపై విచారణ జరిపించవలసిందిగా ఐక్యరాజ్య సమితిని తాము అభ్యర్థించినట్లు శ్రీ విగ్నీ జెప్పాడు.

సమితి శాంతిస్థాపనదళ సేవానిగా వున్నారు.

వచ్చేవారానికి కనీసం నాలుగుబెటాలియన్ల సైన్యం వుండగలదని తాను భావిస్తున్నానన్నారు.

సాధారణంగా సమితి అగ్రరాజ్యాల సేనలను కోరదని ఆయన తెలియజేశారు.

బ్రిటన్ హామీ

లండన్, జులై 14: కాంగోరిపబ్లిక్‌కు సైనికసహాయం సమకూర్చడంలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌కు బ్రిటన్ సర్వసహాయాన్ని వాగ్దానం చేసిందని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ నేడు వెల్లడించారు.

బెల్జియం సేనలు ఉపసంహరించాలని భద్రతామండలి తీర్మానం ఆమోదించినప్పటికి బ్రిటన్ తటస్థంగా వుండడానికి కారణం ఏమిటని కామన్సుసభలో ఒక సభ్యుడు ప్రశ్నించగా శ్రీ మాక్మిలన్ సమాధానమిస్తూ చేయరుతూగా బెల్జియన్ దళాలను బలవంతముగా ప్రస్తుత పరిస్థితిబట్టి సవ్యంకాదని బ్రిటిష్ ప్రభుత్వం భావించినట్లు వెల్లడించారు.

సమితిదళాలు కాంగోకు వచ్చి శాంతిభద్రతలు స్వీకరించేవరకు బెల్జియన్ దళాలు కాంగోలో ఉండి బెల్జియన్ జాతీయులను కాపాడగలవని బ్రసెల్స్‌లో అధికారవర్గాలు వెల్లడించినట్టు తొలివార్తలు తెల్పుతున్నవి.

డించారు.

నేడే సమితిదళాల రాక

లియోపాల్డ్‌విల్లి, జులై 14: కాంగోరిపబ్లిక్‌కు ఐక్యరాజ్యసమితి మొదటి దళం మరి 48 గంటలలో చేరనున్నదని ఈదళంలో బహుశా ఘనా, గినియా, మాలి, మొరాకో, టునీసియా సైనికులు వుండవచ్చునని సమితి ప్రధాన కార్యదర్శి సహాయకుడు శ్రీ రాల్ఫ్ బంచీ నేడిక్కడి తెలియజేశారు.

ల్వీడిష్ సేనాని జనరల్ కర్ల్ వాన్ హార్న్ సమితిదళాల సేనానిగా వ్యవహరించగలరని తెలియజేశారుకూడా. ఈయన ఇంతవరకు పాలస్తీనాలోని

తెలంగాణాలో విద్యుచ్ఛక్తికొత్తరేట్లు

ఆంధ్రప్రాంతపు రేట్లు అమలుపరచాలని ఆలోచన

హైదరాబాదు, జులై 14

1958 ఫిబ్రవరికి పూర్వం విద్యుత్ సరఫరా అయిన తెలంగాణా ప్రాంతాలలో తెలంగాణా విద్యుత్ రేట్ల స్థానే ఆంధ్రాలో టెన్షన్ రేట్లను అమలుజరిపే విషయం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మండలి పరిశీలిస్తున్నది.

ఇవాళ శాసనసభలో శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానము ఇస్తూ తృతీయ ప్రణాళిక ఆఖరుకు రాష్ట్రం మొత్తముమీద 5 లక్షల 40 వేల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి కావలదని పబ్లిక్ వర్క్స్ మంత్రి తిరుపుప ప్రణాళికల మంత్రి శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య శ్రీ బావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానం ఇస్తూ అప్పుడు వచ్చుకున్న వారి రేట్లను ప్రకటించటం ఆంధ్రప్రదేశ్ కమ్యూనియల్ ట్రేడింగ్ కార్పొరేషన్ విధానం కాదని చెప్పారు.

కార్పొరేషన్ 50% వరకు అప్పు ఇస్తూ వుంటుందనీ, 1959 డిసెంబరు 31 వరకు రు 1,06,22,450 మంజూరు చేసినరూ 81,94,682 ఇచ్చివున్నారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

టోకియో, జులై 14: అధికారంలోవున్న లిబరల్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడుగా పరిశ్రమల మంత్రి హయాటో ఇకెడా నేడు ఎన్నికయారు. పోటీలో పార్టీ ఎగ్జిక్యూటివ్ బోర్డు అధ్యక్షుల మిట్సుజిరో ఇషి వోడిపోయారు.

మీకు నమ్మకమైన
నీలగిరి తైలం
కావాలంటే
కేమిల్ బ్రాండ్
వాడండి
అది కల్తీలేనిది
Camel
S.d.Rao

ఆంధ్రపత్రిక
సంగ్రహ ప్రకటనలు

సంగ్రహ ప్రకటనద్వారా చేసే ప్రకటనలన్నియు వెంటనే ఫలితములిచ్చును. మీ అవసరములకు తగినట్లు అనేకవిధములైన పద్ధతులు కలవు. ప్రకటన చేటు కంట్రీ 1 టికి రు 1-50. ప్రకటన కనీచు మొత్తము : రు 5/- బాక్సు నెంబరుకు రు 1 అదనము. మీ ప్రకటన కాపీ సంపూర్ణ వివరములకు వ్రాయండి :
మేనేజరు,
నం. 7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1.
ఫోన్ : 2544

అందమునకు ఆరోగ్యమునకు
వసంత్ చందన సబ్బు
వసంత్ సోప్ వర్క్సు లిమిటెడ్,
వసంత్ నగర్ & మదరాసు.

సెంట్రల్ ఎక్సైజు కలక్టరేటు
మద్రాసు
నెం: 15, హారింగ్టన్ రోడ్, చెట్ పట్, మద్రాసు-31 నందున్న సెంట్రల్ ఎక్సైజు కలెక్టరు ఆఫీసులో జప్తీ సరకులయొక్క వేలము 18-7-60 న జరుగును. జరుగునట్లు తెలుపబడినది, ప్రస్తుతము వకు నిలిపివేయబడినది.
(సం) ఎస్. సి. రాయ్,
అసిస్టెంటు కలక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజు (టెక్నికల్), మద్రాసు.

కాన్‌టాబ్
గర్భనిరోధక మాత్రలు
ఖరీదు చాలా తక్కువ
వైద్యుల సంప్రదింపులకొరకు వ్రాయండి
PST 57

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు
కాకినాడలో అనుబంధ సర్వీసులు

కాకినాడలో ఒక బోను బుకింగు ఆఫీసు నడుపుటకు నిర్ణయించిన ఫారములో టెండర్లు కోరబడుచున్నవి. ఈ ఆఫీసు గూడ్సు పార్సిలు అందుకొని డెలివరీ చేయుటకున్నూ, రవాణా చేయుటకున్నూ, ప్రయాణీకులకు టిక్కెట్లు జారీచేయుటకున్ను తెరువబడును. పార్సిళ్ళు, గూడ్సు రాకపోకలకు యీ ఆఫీసువకు కాకినాడ పోర్టు స్టేషన్ రైల్ హెడ్‌గా వుండగలదు. ప్రయాణీకుల టిక్కెట్లు జారీచేయుటకు, కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు స్టేషన్ రెండున్ను రైల్ హెడ్సుగా వుండగలవు. టెండరు ఫారములు యితరులకు మార్చనూడదు. ఈ ఫారములు కావలసినవారు, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, పార్కుటౌను, మద్రాసు-3, వారికి పెట్టు 1టికి రు. 10 స్వయముగా లేక మనీయార్డరుద్వారా 12-8-60 లేదు తరకు పోస్టులో పొందవచ్చును. టెండరు ఫారముల ఖరీదు యే స్థితిలోకూడా తిరుగు జరుగు యివ్వబడదు. ఇతర వివరములు, టెండరు ఫారములలో రాగలవు.
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
18-7-60 మద్రాసు-3.

కొంగలనుండియు, క్రూరమృగముల నుండియు మిమ్ము రక్షించుకోండి. వన భోజనము, యాత్ర, వాటకములకు చాల ఉపయోగమైనది ఆటోమేటిక్ ఆరు తూటాలుగలది, తేలికైనది. దీని ప్రకాశమైన మంట మిమ్ము ఆపదలనుండి రక్షించును.
ఖరీదు రూ. 777 888 999
కాం. 8 10 15
300తూటాలు ఉచితం: ఆపైన ప్రతి 100 తూటాలు రు. 5 లైసెన్సు అవసరం. పోస్టేజి రు. 2.
ASHIAN WATCH HOUSE,
23A, Anand Nagar, Bombay-26.

సుఖజీవిత సేవ
భారత "సిద్ధ వైద్య నుపీమా" మన జేజ సిద్ధుల పాటి లేని కీర్తి ఒక తార్కాణము.
"మేల్ మాయిల్ మందు"
ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్టురోగ నివారిణి - భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మ మిచ్చు అద్భుత సంజీవి - మేహరోగ నివారణ సూచి, లేబ్యాము.
డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,
5/22, మేలామాయిల్. (P. O.) N. A. Dt. S. India.

క్రీడారంగం

భారత ఒలింపిక్ బృందం వ్యయం

60 వంతులగ్రాంటుకు ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 14 : వచ్చే ఆగస్టులో రోమ్‌లో జరుగనున్న ప్రపంచం ఒలింపిక్ పోటీలలో పాల్గొనగల భారత ప్రతినిధివర్గానికయ్యే వ్యయంలో నూటికి 60 వంతులు ప్రభుత్వపు గ్రాంటుగా పరిగణించదగునని సిఫారసు చేసేందుకు అఖిలభారత క్రీడామండలి నేడు నిర్ణయించింది.

పై సౌకర్యం క్రింది ప్రతినిధివర్గానికి వుండగలదు:

ఎథ్లెటిక్స్-18 మంది ఎథ్లెట్‌లు (పురుషులు), ఒక మేనేజర్, ఒక శిక్షకుడు.

హాకీ: 18 మంది ఆటగాళ్లు, ఒక మేనేజర్, ఒక శిక్షకుడు.

ఫుట్‌బాల్-18 మంది ఆటగాళ్ళు, ఒక మేనేజర్, ఒక శిక్షకుడు.

కుస్తీ-ఐదుగురు మల్ల విద్యాప్రవీణులు ఒక మేనేజర్, ఒక శిక్షకుడు.

రైఫిల్ షూటింగ్-ఇద్దరు పోటీదార్లు. ఒక మేనేజర్.

భారత ప్రతినిధివర్గమంతటికి కలిపి ఒక ముఖ్యనాయకుడు.

ఒక "ఏ" గ్రేడ్ హాకీ అంపైర్.

ఇద్దరు బాక్సు పోటీదారులు.

ఇద్దరు పాకశాస్త్రప్రవీణులు.

వెయిట్ లిఫ్టింగ్ జట్టు గురించి ఎట్టి ప్రస్తావనలేదు.

క్రీడామండలి సమావేశంలో క్రింది వారు పాల్గొన్నారు.

రాజకుమారి అమృతకౌర్, శ్రీ జయపాల్ సింగ్ (పార్లమెంటు సభ్యులు), జనరల్ కె. ఎస్. తిమ్మయ్య, శ్రీ ఎన్. ఎన్. వాంచూ, శ్రీ జి. డి. సోంధి, శ్రీ ఎస్. ఎం. మొయినాల్ హక్, శ్రీ ఎమ్. ఎస్. కపూర్, శ్రీ ఎన్. కె. సిద్ధాంతం, లెఫ్టినెంట్ కర్నల్ జి. వి. రాజా, శ్రీ ఎమ్. కె. కేల్, శ్రీ వి. ఎస్. కాక్, శ్రీ పి. ఎన్. కృపాల్.

రెండు ఫైనల్సులో నరేష్‌కుమార్

బాస్తాడ్ టెన్నిస్ పోటీలు

బాస్తాడ్ (దక్షిణ ఫ్రాన్స్ దేశం), జులై 13 : స్థానిక టెన్నిస్ పోటీలలో భారత ఆటగాడు శ్రీ నరేష్ కుమార్ రెండు ఫైనల్సుకు చేరుకొన్నారు.

నేడు ఒక్కొక్కరికి జరిగిన మ్యాచీలో ఆయన స్వీడిష్ ఆటగాడు శ్రీ పి. హోమ్‌ను 6-8, 6-2 గేములతో ఓడించారు.

ఫైనలులో ఫిన్నిష్ క్రీడా నిపుణుడు పెహ్రాన్‌తో పోటీ చెయ్యవలసి వున్నది.

ఇదిరద్దరికి జరిగిన మ్యాచీలో శ్రీనరేష్ కుమార్, శ్రీ పెహ్రాన్ స్వీడిష్ ఆటగాళ్లు ఫారెల్, స్వాయర్డ్‌లను ఓడించి ఫైనలులో అడుగుపెట్టారు.

ఆంధ్రమహాసభ బాడ్మింటన్ పోటీలు

మద్రాసు, జులై 14 : చెన్నపురి ఆంధ్రమహాసభ నిర్వహిస్తున్న బ్రహ్మానందం స్మారక బాల్ బాడ్మింటన్ పోటీలలో "బి" డివిజన్‌వారికి జరిగినమ్యాచీల ఫలితాలివి (మొదట పేర్కొన్నజట్టు గెలుపొందినట్లు.)

కపాలి రిక్రియేషన్ క్లబ్ : గణపతి ఫ్రైడ్స్ 29-8, 29-10 పాయింట్లు.

హిందీ క్లబ్ "బి" ఆర్యన్ క్లబ్ 29-19, 29-11.

చైనాతో నేపాల్ మైత్రి

ఖట్మండూ, జులై 13 : ఇటీవల ముస్తాంగ్‌లో చైనా సేనలు ఒక నేపాల్ అధికారిని వధించిన ఫలితంగా నేపాల్ చైనాలమధ్య మైత్రి చెడవలసిన అవసరం లేదని నేపాల్ ప్రధాని శ్రీ బి. పి. కొయిరాలా నేడిక్కడ ప్రకటించారు.

నేపాల్ పార్లమెంటు ఎగువసభలో ఆయన ప్రసంగిస్తూ ఉభయదేశాల మైత్రీ ఒప్పందాన్ని ఏవిధంగానూ దుర్బలపరిచిన అగత్యం కన్పించడంలేదన్నారు.

కావలెను

ఆంధ్రప్రదేశ్‌లో మంచి అనుభవశాలుల చేత ట్రావెలింగ్ రిప్రెజంటేటివులు కావలెను. అన్ని వివరములతో యీ క్రింది అడ్రసుకు దరఖాస్తులు పంపవలెను. విజయా కెమికల్స్, వరకు వాకం, మద్రాసు-7.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు—ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు—ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 9]

ఆదివారం, జూలై 17 :

హైదరాబాద్-ఎ

405.4 మీటర్లు

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 7-15 సంస్కృత కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 7-30 ధోందూరాశాస్త్రి కుసుపూర్‌కర్ : రాగ్ విభాస్ 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 ఇండియన్ మార్చ్‌టూన్స్ 8-35 సుబద్ధ సంగీత్ 8-45 పిల్లలకు కొత్తపాటలు (ఉర్దూ) 9 'బచ్చోంకేలియే' పిల్లలకు (ఉర్దూ).

మ॥ 12-30 చిత్రజగత్ 1 రంగసభ 1-30 ప్రాదేశిక సంగీతం 2 వినాయకరావ్ పట్వర్ధన్ 2-10 ఉ. వా. 2-20 బాలవినోదం 3 వాతావరణసూచన.

సా॥ స్థానికప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 నగరవాణి 7-15 లలితసంగీత్ 7-30 నాటిక (హిందీ) 8 చిత్రసీమ 8-30 ధోందూరాశాస్త్రి కుప్పాపూర్‌కర్ 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీ నుండి రిలే 9-45 ధోందూరాశాస్త్రి కుప్పాపూర్‌కర్ 10 లలిత సంగీతగోష్ఠి 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-(బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎవరో 8-45 బి. లక్ష్మి నాయుడు.

(80-86మీటర్లు)

మ॥ 12-30 ఎవరో 2-10 శాస్త్రీయ సంగీతము 2-20 ఎవరో 3 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6 ఎవరో 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30బి.లక్ష్మి నాయుడు 8ఎవరో 9-15 ఎ. కె. సి. నటరాజన్ : క్లారినెట్ 9-30 ఎవరో 10-30వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 జేజ భక్తి గేయము 6-40 భక్తిరంజని 7-15 సంస్కృత కార్యక్రమము 7-30 ఆకాశవాణి వాద్యబృందము 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 పాల వెల్లి.

మ॥ 12-30 శిష్ట ప్రభాకర కృష్ణమూర్తిశాస్త్రి 1-00 జగయ్యపేట ఖాసిమ్‌సాహెబ్ బ్యాండు వాద్యం 1-30 లలిత సంగీతం.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 బ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-40 లలిత సంగీతం 8-00 అల్లు పర్యటన: వయోలిన్ 9-15 లలిత సంగీతం 9-30 (ఢిల్లీ నుంచి రిలే) 9-45 గానసుధ 10-00 శిష్టప్రభాకరకృష్ణమూర్తిశాస్త్రి 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(819.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7-00 రుచి ప్పాడల్‌గళ్ 7-10 కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 త. వా. 7-30 ఎస్. నరసింహులు 8-00 మధురగీతం 8-15 ఆర్. పిచ్చుమణి వీణ.

మ॥ 12-30 క్రీడ సమాలు 1-00 హిందూస్థానీ సంగీతము 1-30 గాన మంజరి 1-40 హిం. వా. 1-50 గీత మంజరి 2-00 త. వా. 2-10 వేణువు, క్లారినెట్ 2-30 ఎస్. రామచంద్రన్ 3-00 రేడియో సంక్షిప్త శబ్దచిత్రము 4-00 వాతావరణ సూచన.

సా॥ 5-30 చిత్తూర్ వి. రామచంద్రన్ 6-05 ప్రాంతీయ శ్రోయిదిగళ్ 6-15 గ్రామస్థులకు (తమిళము) 7-15 త. వా. 7-30 ఎస్. రాజేశ్వరి: వీణ 8-00 ఎ. వేదనాయకి 8-30 బి వరి 9-00 వి. రామఅయ్యర్ 9-30 తమిళనాడు జానపద గేయాలు 9-50 మధుర గీతం 10-00 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - (బి)

(211.8, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎవరో 7-15 సంగీత మంజరి 7-30 ఎవరో 8-15 ఎవరో.

(211.8,41.32 మీటర్లు)

10-45 ఆటవిడుపు 11-30 సుశ్రీయాళమున కార్యక్రమము 12 కన్నడ కార్యక్రమము 12-30 'సూర్యకాంతి' (తిరుచ్చినుండి రిలే) 1 వాద్య గోష్ఠి 1-40 తిరుప్పుగళ్ 2 మధురగీతం 2-10 పిల్లలకు (తమిళము) 3 రుక్మిణీ రాజగోపాలన్ 4 వాతావరణ సూచన.

(211.3 60:98 మీటర్లు)

5-30 పాశ్చాత్య సంగీతం 5-55 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6 ఆంవా 6-05 ఎవరో 6-15 కార్యక్రమ వివరణ (తమిళము) 6-20 కదంబం 7-15 వాద్య గోష్ఠి 7-30 కథాకాలక్షేపం (తమిళం) 8-30 టి॥ కె. రామచంద్రన్ వయోలిన్ 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-30 ఢిల్లీ నుంచి రిలే 9-45 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

వ్యవసాయపరికరాల పంపిణీ

సహకార సంస్థలద్వారా జరిపించే ఆలోచన

హైదరాబాదు, జులై 13 : వ్యవసాయ పరికరాలను సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయించే ఆలోచన వున్నదని మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి శాసన పరిషత్‌లో శ్రీ బ్రహ్మయ్య ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఆంధ్ర-తెలంగాణా ఇంజనీరింగు సర్వీసుల విలీనం జరిగిందని, పి. డబ్ల్యు. డి. చీఫ్ ఇంజనీరు (జనరల్) కార్యాలయంలోని చాన్‌గజిలెడ్ ఉద్యోగుల విషయంలోను, నాల్గవ శ్రేణి సిబ్బంది విషయంలోను, భవనాలు, నీటివనరుల, విభాగాలనాల్గవ శ్రేణి సిబ్బంది విషయంలోను సీనియారిటీ నిర్ణయం జరిగిందనీ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు పబ్లిక్ వర్కున్ల మంత్రి తిరుపున శ్రీ సుబ్బశాస్త్రికి చెప్పారు. జూనియరు ఇంజనీర్లు, సూపర్వయిజర్లు, విద్యుచ్ఛక్తిశాఖలోని గజిలెడ్, నాన్‌గజిలెడ్ సిబ్బంది విషయం ఆలోచనలోవుందని, ఉత్తర్వులుత్వరలో రాగలవని వివరించారు. రహదార్ల శాఖ పూర్వపు హైదరాబాదు ప్రభుత్వానికి విడిగానేలేదు గనుక అది విలీనం అంటూ లేదన్నారు.

ఆంధ్ర వ్యవసాయమంత్రి రష్యా పర్యటన

హైదరాబాదు, జులై 14 : వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఈనెల 26 వ తేదీన ఢిల్లీ నుంచి బయలుదేరి భారత ప్రతినిధివర్గ సభ్యులుగా మూడువారాలు రష్యా పర్యటనకు వెడతారు. సోవియట్ ప్రభుత్వం ఆహ్వానంమీద వీరు వెడుతున్నారు. టాష్‌కెంట్, కజకిస్థాన్, మాస్కో, లెనిన్‌గ్రాడ్, ఉక్రెయిన్ రిపబ్లిక్‌లనుసందర్శించి ఆగస్టు 11, లేదా 12 తేదీలకు ఢిల్లీ వచ్చి 14 వ తేదీకి హైదరాబాదు చేరుకుంటారు.

హైదరాబాదునుంచి 23 వ తేదీన విమానంమీద ఢిల్లీ వెళ్లి ఎరువులు, ఆహారధాన్యాల సప్లయి వగైరా సమస్యలపై కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ పాటిల్‌తోను, సహకారమంత్రి డాక్టర్ పి. ఎస్. దేశముఖ్‌తోను శ్రీ రామచంద్రారెడ్డి చర్చలు కొనసాగిస్తారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఈనెల 20 వ తేదీన మెదక్ జిల్లాలోని నిజామ్‌పూర్ వెళ్ళి ఆదేరోజున హైదరాబాదుకు తిరిగివస్తారు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి కృషి

అనంతపురం సభలో మంత్రి శ్రీ రంగారెడ్డి వివరణ

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, జులై 11 : ప్రణాళికలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిగారు నిన్న ఉదయం ఇక్కడికివచ్చి ప్రణాళికా ప్రచార వారోత్సవాలు ప్రారంభించారు. పురపాలక సంఘంవారు, ఎడ్వర్డు కార్నేషన్ హాలులో ప్రణాళికలమంత్రికి సన్మానపత్రం సమర్పించి గౌరవించారు.

పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ డి. సి. నరసింహులు పెట్టి సమర్పించిన స్వాగత పత్రంలో అనంతపురంలో స్త్రీల కళాశాల అవసరమని, మురుగునీటి పారుదలపథకం తృతీయ ప్రణాళికలో చేర్పించాలని మంత్రి శ్రీ రంగారెడ్డిగారికి విజ్ఞప్తి చేశారు. మంత్రి శ్రీ రంగారెడ్డి దీనికి సమాధానమిస్తూ ప్రభుత్వానికి ఒక ప్రణాళిక కలదని, పౌరుల కోర్కెలు అవసరమైన వైనా ఆదాయాన్ని దృష్టిలో వుంచుకొని, సాధ్యమైనంత త్వరలో వానిని తీర్చగలమన్నారు. అయితే ఆలస్యానికి ఓర్మి వహించాలని కోరారు. కొన్నిలను శ్రీ జ్వాలయ్య వందనాలు సమర్పించారు.

సాయంకాలం లలితకళా పరిషత్తు ఆవరణలో శ్రీ కె. వి. వేమారెడ్డి అధ్యక్షతను ప్రణాళిక ప్రచార వారోత్సవ సభ జరిగింది. మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎ. చిదంబర రెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు. మంత్రి శ్రీ రంగారెడ్డి తన ప్రసంగంలో పది సంవత్సరాలనాటి దౌస్థితిని ఇప్పటి పరిస్థితినిపోల్చి చూపుతూ ప్రణాళికలద్వారా సాధించిన అభివృద్ధిని వివరించారు. దేశంలో పేదరికం నిర్మూలనానికి ప్రణాళిక ద్వారా ఎలా కృషి జరుగుతున్నదీ ప్రజలకు వివరించడం ఈ ఉత్సవాల లక్ష్యంగా వుందన్నారు. తృతీయ ప్రణాళిక జయప్రదం కావడానికి ప్రజల సహాయ సహకారాలను అభ్యర్థించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెను గురించి ప్రస్తావిస్తూ దేశం క్లిష్ట పరిస్థితిలోవుండగా సరిహద్దులో ప్రమాదం కలిపిస్తూ వుండగా ఉద్యోగులు సమ్మెచేసి ప్రజలను మరింతగా కష్టాలపాలు చేయడం అనుచితమని విమర్శించారు. ఈసమ్మెకు ఏదో రాజకీయమైన సంబంధం కలదని వూహించవచ్చునంటూ ప్రజలకు కలిగే ఇబ్బందుల దృష్ట్యా సమ్మె విరమణ సముచితమని సలహాచేశారు. జిల్లా ప్రచారక శాఖాధ్యక్షులు శ్రీ నరసింహారావు వందనాలతో సభ ముగిసింది.

శ్రీకాకుళంలో పూరేగింపు

శ్రీకాకుళం, జులై 12 : జిల్లా పరిషత్తు అధ్వర్యాన ప్రణాళిక వారోత్సవం జరిగింది. వివిధశాఖల జీపు కారు, ఆయాశాఖల ప్రచారక చిత్రాలతోను 2000 మంది పిల్లలతో 40 బస్సులతోను వూరేగింపు జరిగింది. హైస్కూలులోని పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

సాయంకాలం పరిషత్తు అధ్యక్షుడు శ్రీ బెండికూర్మన్న అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. జిల్లా కలక్టరు శ్రీ వి. కె. రామారావు ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రణాళికలకింద గత పదేళ్ళనుంచి సాధించిన ఫలితాలు, కొత్త ప్రణాళిక కింద లక్ష్యిస్తున్న అభివృద్ధి వివరణకు ఈ ఉత్సవం ఉద్దేశం చాటన్నారు. అసిస్టెంటు ప్రిన్సిపాల్ శ్రీ రామకృష్ణ, శ్రీ పసగడ సూర్య నారాయణార్లు కూడా ప్రసంగించారు. అధ్యక్షులు శ్రీ బెండి కూర్మన్న జిల్లాలో విద్యా సౌకర్యాల అభివృద్ధికి పరిషత్తు చేస్తున్న కృషిని వివరించారు. పెద్దపాండపల్లి క్రాంతిదళంవారి బుర్రకథ అనంతరం శ్రీ కూర్మన్న వారికి బెండికప్పునుబహూకరించారు. జిల్లాలో ఈ దళంవారు పరిషత్తు ఆధ్వర్యాన ప్రణాళిక ప్రచారం చేయగలరని ప్రకటించారు. పబ్లిసిటీ అసిస్టెంటు శ్రీ టి. ప్రకాశరావు అభివందనాలు సమర్పించారు. (స్వ. వి.)

మచిలీపట్టణంలో సభ

కృష్ణాజిల్లా పరిషత్తు ఆఫీసులో నేడు జరిగిన బహిరంగసభలో జిల్లా కలెక్టరు శ్రీ బి. సి. గంగోపాధ్యాయ ప్రణాళిక ప్రచార వారోత్సవానికి ప్రారంభం చేశారు. శ్రీ చిట్టా బాలకృష్ణ శాస్త్రిగారు తృతీయ ప్రణాళిక పథకాలను వివరించారు. ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ కొడాలి ఆంజనేయులుగారు గ్రామాలలో చురుకుగా ప్రచారం జరగాలన్నారు. గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి చెందక పోవడం లోపంగావుందంటూ మధ్యనిషేధం అమలు జరుగుతున్న తీరును విమర్శించారు. ప్రజల సహకారానికి జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేశారు. పరిషత్తు కార్యదర్శి శ్రీ బి. రామలింగస్వామి ఉత్సవం ఉద్దేశాలను వివరిస్తూ అభివందనాలు సమర్పించారు. స్వ. వి.

"నేపాల్ ప్రాంతాన్ని కట్టబెట్టలేదు"

ఖట్మండూ, జులై 13 : ముస్తాంగ్‌లోని విప్రాంతాన్ని చైనాకు కట్టబెట్టలేదని నేపాల్ విదేశాంగశాఖ నిన్న ప్రకటించింది.

అమెరికన్ వైమానికుల చర్యలు

లండన్, జులై 18 : జులై ఒకటవ తేదీన చార్టర్స్ సముద్రంపైన తాను అమెరికా విమానాన్ని కూల్చిన ఫలితంగా యేర్పడిన పరిస్థితిని పరిశీలించటానికి ఐక్యరాజ్య సమితి యొక్క భద్రతా సమితి సమావేశం కావాలని రష్యా కోరినట్లు మాస్కో రేడియో నేడు నల్లడించింది.

తాను కూల్చిన ఆర్. బి. 47 అమెరికా విమాన వుదంత సందర్భంలో అమెరికాకు రష్యా తెలిపిన నిరసనకు నేటి ఉదయాన్నే అమెరికా తన సమాధానాన్ని సోవియట్ విదేశాంగశాఖకు సమర్పించింది.

సోవియట్ యూనియన్‌ను భయపెడుతున్న అమెరికా విమాన బలపుంజాతి రకపు దురాక్రమణల సమస్యను పరిశీలించటానికి వెంటనే భద్రతా సంఘం సమావేశం కావాలని సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో భద్రతా సమితి అధ్యక్షునికి పంపిన టెలిగ్రామ్‌లో కోరారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

సమ్మెదారులను విడిచిపెట్టాలి

కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 13 : కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెదండర్భంగా అరెస్టుకాబడినవారందరినీ విడిచిపెట్టవలసిందిగా కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘం కార్యవర్గ సమితితో సత్యమైన సుముఖాముఖి సంప్రతింపులకు ప్రభుత్వం సిద్ధంకావాలని కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కార్యాలయం నేడొక ప్రకటన చేసింది.

పశ్చిమ రైల్వేలోని దొంగోడ్ వద్ద జరిగిన కాల్పుల సమాచారంవిని విభ్రాంతిపోయాము. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు ఫలితమే ఆ కాల్పులు. దీని ఫలితంగా ఉద్యోగులలో శాశ్వతంగా నిలచిపోయే అసంతృప్తి భావాలను ప్రశాంతంగా ఆలోచిస్తే ఏ ప్రభుత్వమైనా తెలుసుకుంటుంది అని ప్రకటనలో స్పష్టం చేయబడింది.

సికిందరాబాదులో పూర్తి హర్తాళ్

హైదరాబాదు, జులై 14 :— హైదరాబాదు, సికిందరాబాదువిలీనీకరణ ప్రయత్నానికి నిరసనగా నేడు సికిందరాబాదులో పూర్తిహర్తాళ్ జరిగింది. విద్యార్థులు తరగతులనుంచి బయటికి వచ్చినందున విద్యాసంస్థలు యీరోజుకు మూసివేశారు.

సికిందరాబాదు పౌరుల ప్రతినిధివర్గం ఒకటి నేడుముఖ్యమంత్రిసంజీవయ్యను కలుసుకొని హైదరాబాదుతో విలీనీకరణదృష్ట్యా సికిందరాబాదు పౌరులకు తగినరక్షణలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

మానవులను పీడదీస్తున్న శక్తుల నిరోధానికి వారధులు

అత్యవసరమని కర్నూలుజిల్లా పర్యటనలో గవర్నర్ సచార్ వివరణ

కర్నూలు, జులై 11 :—"కేవలం వంతెనల నిర్మాణంవల్లనే ఆంధ్ర-తెలంగాణాల మధ్య భావ సమైక్యత ఆశిస్తున్నంతగా లభించదు. మనిషిని మనిషిని విడదీస్తున్న శక్తులమధ్య వారధులు నిర్మించడాన్ని ప్రజలు నేర్చుకోవాలి" అని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ఇక్కడకు మూడుమైళ్లలో తుంగభద్రనదికి నిర్మించిన రోడ్డువంతెనకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

మునగలపాడు గ్రామంవద్ద జరిగిన ఈ వంతెన ప్రారంభోత్సవ సభలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కూడా వచ్చారు. వంతెనవద్ద గవర్నరు శ్రీ సచార్‌కు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, రహదార్ల చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎన్. దురానీ, కడప నూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ ఆర్. రామమోహనరావు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి, ఇతర జిల్లా అధికారులు స్వాగతం చెప్పారు.

చీఫ్ ఇంజనీర్ శ్రీ దురానీ స్వాగత పత్రం సమర్పిస్తూ వంతెన ప్రాధాన్యాన్ని, నిర్మాణం విశేషాలను వివరించారు. సభకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహిస్తూ ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలను దగ్గరకు తీసుకురావడానికి మార్గమే కాక, కర్నూలులో వ్యాపారాభివృద్ధికి కూడా ఈ వంతెన పనికి వస్తుందనగలదన్నారు. ఈ చుట్టుపట్ల రైతుల పంటలకు ఇకనుంచి మంచిధరలుకూడా రాగలవని వివరించారు.

పిమ్మట గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ అవతరణ పిమ్మట ఆంధ్ర, తెలంగాణాల నాయకులు ఉభయ ప్రాంతాలమధ్య భావసమైక్యతకు శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నందుకు అభినందించారు. అయితే ఇందులో ప్రభుత్వం, నాయకులుకూడా ఎదుర్కొనవలసి వస్తున్న చిక్కులు, శక్తులు అనేకం వున్నమాట నిజమని అంగీకరించక తప్పదన్నారు. విశ్వాసం, సోదరభావం స్థానే భయం, అనుమానం అక్రమించాయని, వానిని ఎంతత్వరగా తొలగించుకుంటే ప్రజలకు అంతమంచిదని, అప్పుడు సమైక్యతకులభం కాగలదని అన్నారు.

ద్వితీయ ప్రణాళిక కాలంలో రాష్ట్రంలో రహదార్ల అభివృద్ధిని గవర్నరు వివరించారు. వచ్చే 20 సంవత్సరాలలోను జాతీయరహదార్ల అభివృద్ధి మరింతగా జరగగలదనే ఆశాభావం ప్రకటించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రధానమైన మరిరెండు వంతెనలు నిర్మాణంలో కలవన్నారు. ఒకటి తూర్పుగోదావరి జిల్లాలోని గౌతమీ నదిపై వంతెన. రెండవది మహబూబ్‌నగర్ జిల్లాలో రంగాపురంవద్ద కృష్ణానదికి నిర్మిస్తున్న వంతెన. వీనివల్ల రాష్ట్రంలో రహదారి సౌకర్యాలు మరింతగా అభివృద్ధి చెందగలవన్నారు. చివరకు మూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఆర్. రామమోహనరావు వందనాలు చెప్పారు.

కాలేజీ విద్యార్థులకు సూచన

గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నేటి సాయంకాలం ఉస్మానియా కళాశాల హాలులో స్థానిక విద్యార్థుల, ఉపాధ్యాయుల సమావేశంలో ప్రసంగించారు. విద్యార్థులు ప్రాంతీయమైన, కులసంబంధమైన, గ్రూపులకు చెందిన ద్వేషభావాలకు దూరంగావుండి, దేశాభివృద్ధికికృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆధ్యాత్మిక చింతనను అలవరచుకోవాలని, అందుబాటైన కాలాన్ని, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థించారు. ప్రిన్సిపాల్ శ్రీ రహమాన్ వందన సమర్పణతో సభముగిసింది.

గవర్నరు శ్రీ సచార్ కాలేజీవద్దకు రాగానే, శ్రీయుతులు బషీర్ అహమ్మద్ సయ్యద్ (మద్రాసు మాజీ-బడ్జెట్) అబ్దుల్ వహీద్ [illegible] సభ్యులు), జస్టిస్. రహమాన్ (కాలేజి ప్రిన్సిపాల్) యల్. బుల్లయ్య (గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజి ప్రిన్సిపాల్), కె. రమేష్‌పాయ్ (మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్) కుమారి నారాయణీయేల్ (మహిళా కళాశాల ప్రిన్సిపాల్) స్వాగతంచెప్పారు. పురప్రముఖులు పెక్కుమంది సభకు హాజరైనారు.

కోడుమూరు హైస్కూలు భవనం

కోడుమూరులో 70,000 రూపాయలతో నిర్మించిన జిల్లాపరిష

తాత్కాలిక సిబ్బంది బర్తరఫ్; ఖాయమ ఉద్యోగుల సస్పెన్షన్

ఆంధ్రప్రదేశ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ ప్రకటన: రాష్ట్రంలో సమ్మె స్థితి మెరుగవుతున్న సూచన

విశాఖపట్టణంలో 141 మంది అరెస్టు

హైదరాబాదు, జూలై 15: సమ్మెలో పాల్గొంటున్న తాత్కాలిక ఉద్యోగులందరినీ బర్తరఫ్ చేసినట్లు ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ పోస్టు-మాస్టర్ జనరల్ నిన్న ప్రకటించారు. సమ్మె చేస్తున్న ఖాయపు ఉద్యోగులను, ఇంకా ఖాయం కావలసిన ఉద్యోగులను (క్వాసీ పర్మనెంట్) ఈ 12 వ తేదీనుంచి తాత్కాలికంగా ఉద్యోగాలనుంచి తొలగించినటు కూడా ఆయన వివరించారు.

ఈ సందర్భంలో ఆయా ఉద్యోగులకు వ్యక్తిగతంగా కాళీదులు అందక పోయినా, వివిధ తంతి తపాలా కార్యాలయాల నోటీసు బోర్డులలోను, వార్తా పత్రికలలోను ప్రకటనలు చేయబడినవి.

సమ్మె పరిస్థితి

కాకినాడ లోకో షెడ్ నిర్వహణ సిబ్బందిలో కొందరు నేడు సమ్మె చేశారు. యీ కొత్త పరిణామం సంభవించినా రైళ్ళను మామూలు వేళలకు కదుపుతామని అధికారులు ఆశిస్తున్నారు.

సమ్మె ప్రారంభమై 8 రోజులు గతించినా, సికింద్రాబాదు విభాగంలో రైళ్లు అన్నీ కాకపోతలు సాగించిన పని అధికార ప్రకటన తెలుపుతోంది. లాలాగూడా వర్క్‌షాప్, సిగ్నల్, టెలి-కమ్యూనికేషన్ వర్క్‌షాప్‌ల లోను, డివిజనల్ కార్యాలయాలలోను పరిస్థితి బాగుపడలేదు.

సికింద్రాబాదు నుంచి బయలు దేరి వస్తున్న ఒక గూడ్సు రయిలును లాలాపేటవద్ద కార్మికుల భార్యలు ఆపివేశారని రైల్వే సంఘం వర్గాల ద్వారా తెలిసింది. పట్టాలకు గ్రీజు పులిమి ఉన్నందున అల్వాల వద్ద ఒక గూడ్సు బండి ఆగిపోయినట్లు సమాచారం అందింది. అయితే యీ రెండు సంఘటనలు జరుగలేదని రైల్వే అధికారులు ప్రకటించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ టి. బి. విఠలరావు, శాసన పరిషత్తులోని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ముక్దుం మొహిద్దీన్, ముజాహిద్ సభ్యుడు శ్రీ ఎస్. బి. గిరి, మరో ముగ్గురు నేడు ముఖ్యమంత్రి కలుసుకొని సమ్మె దారుల సమస్యలను పోలీసులు బాధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. పోలీసులకు కావలసిన ఎవ్వరికీ అయినా వెంటనే బారెడదక్కకుండా అరెస్టుకాకుండా తప్పించుకోవాలని ఎవరూ ప్రయత్నించటం లేదనీ, అందువల్ల పోలీసులు సమ్మె కారుల ఇళ్ళకు వెళ్ళవలసిన అవసరం లేదనీ, శ్రీ విఠలరావు ముఖ్య మంత్రికి వివరించారు.

నగరంలో జీవిత భీమాసంస్థకు చెందిన మొత్తం 400 మంది ఉద్యోగులలో సుమారు 300 మంది నేడు సానుభూతి సమ్మె చేశారు.

విజయవాడలో మామూలు సౌకర్యాలు

విజయవాడ, జూలై 14: పరిస్థితి ఇప్పుడు ప్రోత్సాహకరంగా ఉన్నందున, గత వారం రోజులుగా తగ్గించిన యీ దినుక నడుపాయాలను మళ్ళీ మామూలు ప్రకారం ఏర్పాటు చేస్తున్నట్లు తంతి కాఖ డైరక్టరు పత్రికా ప్రకటన చేశారు. (1) పేలున్న ప్రతిచోట మామూలు టెలిగ్రాములు పంపేందుకు అంగీకరిస్తారు. (2) విజయవాడకు సమీపంలో ఉన్న జిల్లాలోని తొళ్ళపురుపేటం మామూలు ట్రంక్ కాల్సు చేయవచ్చు. (3) వి. పి. అం మినహా, రిజిస్టర్ ఉత్తరాలను ఆంధ్రప్రదేశ్‌లోని తపాలా కార్యాలయాలనుంచి జమ్ము కాశ్మీర్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలకు పంపవచ్చు. (4) ఆంధ్రా సర్కిల్‌లోని వివిధ తపాలా కార్యాలయాలకు వెళ్ళే మనియార్డర్లను స్వీకరిస్తారు. (5) విజయవాడ మండలంలో ప్రభుత్వానికి చెందిన వస్తువులను ఆయా తపాలా కార్యాలయాలద్వారా బట్వాడాచేయిస్తారు.

సానుభూతి సమ్మె విజ్ఞప్తి విఫలం

ఒకరోజు సానుభూతిసమ్మె చేయకూలనిండగా ఆంధ్ర ప్రదేశ్ కార్మిక సంఘాల కాంగ్రెసు చేసిన విజ్ఞప్తి విఫలమైనదనీ "పూర్తిగా" విఫలమైనదనీ, శ్రమదారుల సంఘం తోటివనిచారు, రిక్షా వాలాలుమాత్రమే సమ్మెచేశారు. ఒక ఒక గంటసేపు లాంఛన ప్రాయంగా సమ్మె చెయ్యాలని నిర్ణయించుకొన్న ఆంధ్రా సిమెంటు కంపెనీ కార్మికసంఘం, ఈ నిర్ణయాన్ని అమలు చేయలేదు. కార్మికులందరు మామూలు ప్రకారం పనిచేశారు. నియ్యం మిల్లులు, మిగతా చిన్న పరిశ్రమలు పూర్తిసిబ్బందితో పనిచేశాయి.

విశాఖ

కోస్తా ఆంధ్రప్రాంతంలోని ఇతర పట్టణాలనుంచి దినుపసమాచారం అందింది: విశాఖపట్టణం:—850 మంది తోటివనిశాడు సానుభూతి సమ్మె చేశారు. కింగ్‌జార్జి ఆస్పత్రిలో 245 మంది కార్మికులు ఒక గంటసేపు తమ పనులు మానుకున్నారు. కాకినాడ ఆయుధాల డిపో తాలూకు మొత్తం 846 మంది కారఖాళా ఉద్యోగులలో 781 మంది 12 వ తేదీనుంచి సమ్మె చేస్తున్నారు గాని, ఈ వేళ పనిలోచేరారు.

గుంటూరు

జనపనార మిల్లులలో పనిచేసే 1500 మంది కార్మికులు ఒకరోజు సమ్మె జరిపారు. గుంటూరు సమీపంలోని పెద కాకానివద్ద గల చౌములాపస్తాలమిల్లుకు చెందిన 800 మంది కార్మికులు లాంఛనప్రాయ సమ్మెలో చేరారు. పీఠానగరంవద్ద ఉన్న పబ్లిక్ వర్క్స్ శాఖ వర్క్స్ షాప్‌లోని 629 మంది కార్మికులు సమ్మెచేశారు.

రాజమండ్రి

200 మంది వస్త్రమిల్లు కార్మికులు, 350 మంది పురపాలకసంఘ తోటిపని వారు లాంఛనప్రాయ సమ్మె చేశారు.

విజయవాడలోను, పెక్కు ఇతర చోట్ల ఈ మధ్యాహ్నంనుంచి తంతి తపాలాశాఖ కార్యకలాపాలు బాగా అభివృద్ధిచెందాయని తంతిశాఖ డైరక్టరు ప్రకటించారు. "చాలమంది ఉద్యోగులు పనిలో చేరటమేకాక, గత రెండు రోజులుగైరు హాజరైనందుకు విచారం వెల్లడిస్తున్నారు. విజయవాడలో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజిలో మాత్రం పరిస్థితి చెప్పతోతగినంతగా బాగుపడలేదు. విశాఖపట్టణంలోని తంతితపాలా కార్యాలయానిల్నుంటిలోను హాజరవుతున్న ఉద్యోగులసంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. తాత్కాలికంగా నియమించిన సిబ్బంది స్వచ్ఛందసేవకుల సహాయంతో ఈ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. ఆర్. ఎం. సిబ్బందిలో పలంపురు ఈవేళ పనిలోకి వచ్చినందున తపాలా కార్యాలయాల నుంచి ఉత్తరాలు బ్రోకుచేసి తీసుకొని బట్వాడాలు బాగా జరిగాయి.

విజయవాడ రైల్వే డివిజనల్ కార్యాలయాల సిబ్బందిలో సూటికి 60 మంది నేడు పనికి హాజరయ్యారు. సమ్మె చేస్తున్నవారిలో సూటికిసుమారు 30 మంది నిన్న కార్యాలయాలకు వెళ్ళారు. ఈవేళ ఉదయం రైళ్లన్నీ వేళకు వచ్చాయి. నిన్నరాత్రి రైల్వే ఉద్యోగులకు 1800 అన్నం పొట్లాలు పంచిపెట్టబడినవి, శ్రీయుతులు కోకా సూర్యనారాయణ (గార్డు) వి. చిన్నయ్య, బి. వి. స్వామి ఎస్. కనకయ్య ఎం. బాబురావు, జి. కృష్ణరావు, వెంకటేశ్వరరావు, జి. బ్రాహ్మణాచారి, జి. వెంకటస్వామి కె. పరశురామ్, సి. కాస్యూలీ జాన్‌అలి 11 మందిని నిన్న సాయంత్రం పోలీసులు అరెస్టుచేశారు.

టెలిఫోన్ ఎక్స్‌ఛేంజిలో నేడు ఐదుగురు ఆపరేటర్లు ఇద్దరు రైల్‌మెన్ ఒక మెకానిక్ పనిలోకి వచ్చారు. టెలిగ్రాఫ్ ఆపరేటర్లు, మెసెంజర్లు అందరూ కార్యాలయాలకు హాజరయ్యారు, పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని తంతి తపాలాశాఖ డిప్యూటీ డైరక్టరు శ్రీ ఎ. కె. నరసింగరావు చెప్పారు.

స్థానిక సమ్మె నిర్వాహకులబల్ల ఏమైనా ఇబ్బందికలుగవచ్చునన్న భావంతో బకింగ్ హామ్‌పేట ప్రాంతంలో ఇళ్లపై ఉత్తరాలబట్వాడా నిలిపివేశారు. పోలీసుబందోబస్తు కట్టుదిట్టంగా ఉన్నది.

విశాఖ పట్టణంలో 123 మంది అరెసు

విశాఖపట్టణం, జూలై 14: సమ్మెను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణపై, నాకాబుల ఆయుధాలడిపో తాలూకు 100 మంది ఉద్యోగులను, తంతి, తపాలా, ఆర్. ఎం. ఎస్. శాఖలకు చెందిన 23 మంది ఉద్యోగులను నేడు పోలీసులు అరెస్టు చేశారు.

వీరితో, సమ్మె ప్రారంభమైనదిలగాయతు ఇంతవరకు మొత్తం 141 మందిని అరెస్టు చేసినట్లు. అరెస్టు అయినవారిలో 11 మంది తుమూపణాచెప్పకొని పనిలో చేరారు.

అమలాపురంలో పరిస్థితి

అమలాపురం, జూలై 14: పట్టణంలో ఈ 12 వ తేదీనుంచి ప్రశాంతంగా సమ్మె జరుగుతోంది. మొత్తం 45 మంది తపాలా ఉద్యోగులలో ముగ్గురు కార్యాలయానికి హాజరయ్యారు. ముమ్మిడివరం, తోటపల్లి, అంబాజీపేట, మొగల్తూరు తపాలా కార్యాలయాలలో పనిచేస్తున్న 27 మంది ఉద్యోగులలో మొదట ఒక్కరుమాత్రమే పనిలోకి వచ్చారు. 12 వ తేదీ టపాలా ఈ వేళవచ్చాయి. తంతి, టెలిఫోన్ పనులు పాయాలు సుల్లీ ప్రారంభమయ్యాయి. అమలాపురం తపాలా ఉద్యోగులు శ్రీయుతులు ఎస్. మహాదేవయ్య, కె. వి. ఎల్. ఎస్. మూర్తి, జి. వి. అయ్యంగార్, మహబూబ్ అలీ, ఎస్. సుబ్బారావు అరెస్టు చేయబడ్డారు. వీరిని సబ్ జైలులో రిమాండులో ఉంచారు. పట్టణంలో పోలీసు బందోబస్తు కట్టుదిట్టం చేశారు.

అంబాజీపేట తపాలా కార్యాలయం తాలూకు 12 మంది ఉద్యోగులలో 8 మంది మాత్రమే నేడు పనిలోకి వెళ్ళారు. కొత్తపేట తపాలా కార్యాలయం సిబ్బంది అందరు హాజరయ్యారు. నిన్న వీరు అందరు సమ్మె చేయగా, కలుగరిని మాత్రం పోలీసులు అరెస్టు చేశారు.

14 వ తేదీ నుంచి సమ్మెలో పాల్గొనమని గ్రామీయిచ్చినందున పాయంత్రం ఆ కలుగురు విడుదల చేయబడ్డారు. అంబాజీపేట-అమలాపురం మధ్య స్వంచం చేయబడిన టెలిఫోన్ తీగలను బాగు చేస్తున్నారు.

శాసనసభలో విరామ తీర్మానం నిరాకరణ

హైదరాబాదు, జూలై 14: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఇవాళ సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మెగురించి ప్రతిపాదించదలచిన విరామ తీర్మానమును నిరాకరించారు.

బకింగ్ హాం మిల్లు కార్మికుల సమ్మె

జమళి వేతనసంఘ సిఫార్సుల అమలు విషయంలో రాజీ చర్చలు విఫలం

మద్రాసు, జూలై 15: నగరంలోని బకింగ్ హాం మిల్లు కార్మికులు ఇవాళ ఉదయంనుండి సమ్మె ప్రారంభించారు. ఉదయం 6-30 నిముషాలకు రావలసిన 8 వేల మంది కార్మికులు పనికి హాజరుకాలేదని యూనియన్ కార్యాలయాలకు తెలుపుతున్నవి. అగ్నిమాపకదళము కాకలసిబ్బందిని సమ్మెనుండి యూనియన్ మినహాయించారు.

జవుళి వేతన మండలి సిఫార్సులు అమలు విషయంలో రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ జరిపిన రాయబారాలు విఫలమైనందున సమ్మె ప్రారంభమైంది.

మిల్లుపై బయట, లోపల నుండి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరిస్థితి "ప్రశాంతంగానే వున్నట్లు తెలుస్తున్నది."

కాకి పనికి ఫోరలి కనిపిస్తూ వుండగా సమ్మె చేయకూడదు దురదృష్టకరమైన సంగతి అని కార్మిక మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నిన్న అన్నారు.

జవుళి వేతన మండలి సిఫార్సులను అమలు జరపాలంటే కాకు ఇస్తున్న యితర మిల్లులు ఇవ్వని కొన్ని అదనపు ఆర్థిక సౌకర్యాలను తగ్గించవలసి వుంటుందనీ మిల్లు యజమానులు అంటున్నారని మంత్రి చెప్పారు. మధ్యవర్తి కార్యనిర్వాహక మిల్లు యజమానులు అంగీకరిస్తున్నారని తెలియజేశారు. అయితే కార్మిక నాయకుడు శ్రీ అంథోనీపిళ్లకు ఇది నచ్చలేదు. ఒక్క కొన్ని తరగతుల కార్మికులకు వాళ్ళకు ఇచ్చే 1% హెచ్చింపు మాత్రము మధ్యవర్తి పరిష్కార ముసకు పంపవచ్చిన శ్రీ అంథోనీపిళ్లై చెపుతున్నారు. మధ్యవర్తిత్వము అన్ని అంశాలపైన జరగాలని మిల్లు యజమానులు అంటున్నారు.

మోటారు యూనియన్ సహకారం

ప్రజాపనర సేవల నిర్వహణలో ప్రభుత్వంతో సంపూర్ణముగా సహకరించటానికి హైదరాబాదు మోటారు యూనియన్ సంసిద్ధత వెల్లడించారు.

రాయబారాలు విఫలమైనందున సమ్మె ప్రారంభమైంది.

మిల్లుపై బయట, లోపల నుండి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరిస్థితి "ప్రశాంతంగానే వున్నట్లు తెలుస్తున్నది."

కాకి పనికి ఫోరలి కనిపిస్తూ వుండగా సమ్మె చేయకూడదు దురదృష్టకరమైన సంగతి అని కార్మిక మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నిన్న అన్నారు.

జవుళి వేతన మండలి సిఫార్సులను అమలు జరపాలంటే కాకు ఇస్తున్న యితర మిల్లులు ఇవ్వని కొన్ని అదనపు ఆర్థిక సౌకర్యాలను తగ్గించవలసి వుంటుందనీ మిల్లు యజమానులు అంటున్నారని మంత్రి చెప్పారు. మధ్యవర్తి కార్యనిర్వాహక మిల్లు యజమానులు అంగీకరిస్తున్నారని తెలియజేశారు. అయితే కార్మిక నాయకుడు శ్రీ అంథోనీపిళ్లకు ఇది నచ్చలేదు. ఒక్క కొన్ని తరగతుల కార్మికులకు వాళ్ళకు ఇచ్చే 1% హెచ్చింపు మాత్రము మధ్యవర్తి పరిష్కార ముసకు పంపవచ్చిన శ్రీ అంథోనీపిళ్లై చెపుతున్నారు. మధ్యవర్తిత్వము అన్ని అంశాలపైన జరగాలని మిల్లు యజమానులు అంటున్నారు.

బొంబాయిలో రౌడీ చర్యలకు దిగిన సమ్మెదార్లపై కాల్పులు

సానుభూతి సమ్మెవల్ల రేవులో కార్యకలాపాలకు పూర్తిగా అంతరాయం

బొంబాయి, జూలై 14: 20000 మంది రేవు కార్మికులు పనిలోకి కాళ్ళ పోటంతో రేవుపని బొంబాయిలో పూర్తిగా స్తంభించిపోయింది. ఇంజనీరింగ్, రసాయనిక కర్మాగారాలలో పాక్షిక సమ్మె జరిగింది. దాదర్ ప్రాంతంలో కొందరు బస్సులమీద రాళ్ళు రువ్వటం మూలంగా పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. అప్పటికీ గుంపు చెదరక పోటంతో పోలీసులు ఒకరొండు తుపాకులు పేల్చారు. శాంటేనగర మధ్యప్రాంతంలో ప్రదర్శకులు ఒక డబుల్ డెక్కర్ బస్సుకు నిప్పు అంటించారు. రాళ్ళు రువ్వబడటంవల్ల చాలబస్సుల అద్దాలు మసిలిపోయాయి. పూపులలోని బస్సుల గ్లాసులు అనేకం పగులగొట్టబడ్డాయి. బొంబాయిలోని 67 మిల్లులలో 66 మిల్లులు పనిచేశాయి. వీటిలో 200000 కార్మికులు పనిచేస్తున్నారు. కాలుగు మిల్లులలోతప్ప మిగిలిన కార్మికులంతా పనిలోకి వచ్చారు. ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసువారు 90, 95 శాతం కార్మికులు సమ్మె పిలుపు నందుకోలేదనటంటే, వామపక్షాల కార్మిక సంఘాలు 65 శాతం సానుభూతి సమ్మెలో పాల్గొన్నారని అంటున్నారు. ఆలిండియా పోర్టు అండ్ డాక్ వర్కర్సు ఫెడరేషన్‌కు సంబంధించిన రేవుకార్మికులు రాత్రి 12 గంటలకే తమ పనినుండి బయటికి వచ్చేశారు. వామపక్ష కార్మికసంఘాల ఆదేశ ప్రకారం నిజానికి ఉదయం ఆరు గంటలకు సమ్మె ప్రారంభం కావాల్సివుంది.

ఉదయం తొమ్మిది గంటలకు తొమ్మిదిమైళ్ళ పొడవు బొంబాయి రేవు ఎడారిప్రాంతంలా గోచరించింది. ఉదయం ఎనిమిదిగంటలకు పనిలోకి రావాల్సిన పదివేలమంది కార్మికులు పనిలోకి రాలేదు. వీరిలో రేవులో పడవలను నడిపే నావికులు కూడా వున్నారు. బొంబాయిరేవు ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ రేవులో పని పూర్తిగా స్తంభించిపోయిందనీ, ప్రమాద నిరోధానికి గాను అధికారులు అతి కష్టం మీద కొన్ని నౌకలను బొంబాయి హార్బరు దాటించి సముద్రంలో లంగరు వేయగలిగారనీ ఆయన చెప్పారు.

నిరంతరంగా కురిసిన రాళ్ళ వర్షం మూలంగా ఎలిఫిన్‌స్టన్ రోడ్డులోని ఒక కర్మాగారం మూతి పడాల్సివచ్చింది. లాల్‌బాగ్, ఫెర్గూసన్‌రోడ్డు, పారెల్, పోర్టీ మొదలైన ప్రాంతాలలో ప్రదర్శకులు విపరీతంగా రాళ్లు కురిపిస్తున్నారని వార్త లొస్తున్నాయి.

బొంబాయికి 50 మైళ్ళ దూరంలో వున్న కసరా రైల్వేస్టేషనుమీద రెండు గూడ్సు రైళ్లపై పట్టాలు తప్పాయనీ, బహుశా అది విధ్వంసకర్యమే అనీ పోలీసులు భావిస్తున్నారు. బోరివాడ రైల్వేగేటు కాపలావాని గుడిసెను ప్రదర్శకులు ధ్వంసం చేశారని మరో వార్త అందింది.

గతరాత్రి పూనా రైల్వే అధికారులు ఎదుర్కొన్న పెదరింపుల ఫలితంగా పూనానుండీ రైళ్లు చాల ఆలస్యంగా బయలుదేరాయి.

విక్టోరియా టెర్మినస్‌కు నేరు బండ్లు శాంతిభద్రతల ప్రకారం కొచ్చిపోతూ వున్నాయి. మిగిలిన ఉత్తరాది ప్రాంతాలలో పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని అధికారులు అంటున్నారు. జేరా దూన్ ఎక్స్‌ప్రెస్ ఒక గంట, విక్టోరియా పాసింజరు అయిదుగంటలు ఆలస్యంగా బొంబాయి చేరాయి. మిలిగిన రైళ్లన్నీ ఆలస్యంగానే కొస్తున్నాయని రైల్వే అధికారులు ప్రకటించారు.

గ్రేటర్ బాంబే ప్రాంతంలో ఉత్తరాలను యింట్లోవద్ద బట్వాడా చేయటం నేటినుండీ ప్రారంభింప బడింది. ఈబట్వాడా చేస్తున్నది స్వచ్ఛంద సేవకులు. గత రెండు రోజులుగా పేరుకుపోయిన 4000 టెలిగ్రాముల బట్వాడాకూడా యీ వలంటీర్లకు అప్పగించబడింది.

రైల్వేమెయిల్ సర్వీసు యింకా ప్రారంభం కాకపోవటంతో నేరు రైళ్ళకు తపాలా పెట్టెలు తగిలించటం లేదు.

అకౌంటెంట్ జనరల్ ఆఫీసులో పనికి వెళ్తున్నవారి సంఖ్య 15, 20 శాతంవరకూ పెరిగింది.

సమ్మెవలన పాక్షికంగా స్తంభించిపోయిన కర్మాగారాలలో కుర్లాలోని ప్రీమియర్ ఆటోమొబైల్స్, నగరంలోని రిచర్డ్సన్ క్రూడాస్, ఆల్‌కాక్ ఆషడౌన్ మొదలైనవి వున్నాయి.

బర్మాషెల్, స్టాండర్డు వాక్యూమ్ ఆయిల్ రిఫైనరీలలో కొంతమంది సమ్మె చేసినా పనులు మామూలుగానే సాగుతున్నాయి.

హోల్‌సేల్ మార్కెట్‌లో మరు బాంకులలోను వ్యాపారం మామూలుగా జరుగుతున్నది.

సంయుక్త సహకార సమితి ప్రముఖ నాయకుడూ, శాసనసభా సభ్యుడూ అయిన శ్రీ వి. ఆత్రేనూ, సోషలిస్టుపార్టీ బొంబాయిశాఖ అధ్యక్షుడయిన శ్రీ మధు లిమాయిని పోలీసులు నేడు అరెస్టు చేశారు. శ్రీ వి. కె. ఆత్రే శివాజీ పార్కువద్ద యీ సాయంత్రం పోలీసు ఆంక్షను ఉల్లంఘిస్తానని ప్రకటించారు.

కాసనసభా సభ్యుడు, కమ్యూనిస్టు నాయకుడూ అయిన వి. డి. దేశపాండేను రెండుగంటల ప్రాంతంలో ఫ్లోరా ఫౌంటెన్‌వద్ద పోలీసులు ఆంక్షను ఉల్లంఘించిన కారణంగా కస్టడీలోకి తీసుకున్నారు.

శ్రీ దేశపాండే ఫ్లోరా ఫౌంటెన్ ప్రాంతంలో కనిపించగానే ప్రజలు గుంపులు గుంపులుగాచేరి నినాదాలు యిచ్చారు. ఆ వెంటనే ప్రజలను చెదరగొడుతూ దేశపాండేను పోలీసులు కారులో తీసుకువెళ్లారు. ప్రజలు రెచ్చిపోయి రాళ్లు రువ్వటం పోలీసులు లాఠీ ఛార్జీ చేయటం జరిగింది. ప్రజా సమూహంలో కొందరు బస్సుల, ట్రాముల రవాణాను అన్ని విధాలా అటకాయించాలని చూడగా పోలీసులు స్వచ్ఛంద సేవకుల సహాయంతో పరిస్థితిని అదుపులోనికి తీసుకొని రాగలిగారు.

నగరం మొత్తం మీద కాక 70 మంది నిన్న అరెస్టు కావింపబడ్డారనీ లాకప్పులలో లూ గుంపుగా అరెస్టు కావింపబడ్డ వారి సంఖ్య 875 కు పెరిగిందనీ తెలుస్తున్నది.

రాళ్ళు రువ్వటం మూలంగా మొత్తం 150 బస్సులు దెబ్బతిన్నాయనీ అందులో 110 బస్సులను వెంటనే మరమ్మతు చేసి తిరిగి నడపటం జరిగిందనీ యీ రాత్రి వెలువడిన అధికార ప్రకటనవల్ల తెలుస్తున్నది.

కేరళ

త్రివేండ్రం పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికులలోని ఒకవర్గం సమ్మెలో పాల్గొంది. ట్రాన్సుపోర్టు, బాంకులు, లైఫ్ ఇన్సూరెన్సు శాఖలు మామూలుగానే పనిచేశాయి. క్విలన్‌లో ఎనిమిదివేలమంది కార్మికులు సమ్మె సంతరించుకున్నారట. కొచ్చిన్ పోర్టు, విల్లింగ్డన్‌ద్వీపం, మత్తన్‌చెరీ ప్రాంతాలలో సమ్మెవలన కార్యక్రమాలకు యే విఘాతమూ కలిగిందికాదు.

మంగళూరులోని పంపుల, జీడిపప్పు కర్మాగారాలలోని 16000 మంది కార్మికులు సమ్మెపిలుపు నందుకున్నారు. చేనేత, బీడీ కార్మికులు అంతకన్నా అధిక సంఖ్యలో సమ్మెలో పాల్గొన్నారు. మునిసిపల్ కాన్సిటరీ సిబ్బందిలోని 25 శాతం సమ్మెచేసింది.

మైసూరు

బెంగళూరులోని ఇంపీరియల్ టొబాకో, ప్లయిఉడ్, తమిళర సిల్కు కర్మాగారాలు సమ్మెవలన పనిచేయలేకపోయాయి కాని మిగిలిన కేంద్రరాష్ట్ర ప్రభుత్వశాఖలు, కర్మాగారాలు అన్నీ మామూలుగానే పని చేశాయి.

కాసనసభాల కార్మికసంఘాల వారు నీటి రైల్వేస్టేషనుకు అరమైలు దూరాన సభచేయ నిశ్చయించారు. కాని నిషేధాజ్ఞలు వున్నందువల్ల పోలీసు అనుమతి లేనిదే ముందుగానే ఆక్రమించి అక్కడికి వచ్చిన పోలీసులు ప్రసంగికులను వెళ్ళిపొమ్మని కోరారు. వారు వినకపోగా పోలీసులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు.

టాటావారి 5 0 D బార్ సబ్బు

కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్
అనకాపల్లి రోడ్డు, గుంటూరు 2.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములచే B.E. లేక B.Sc(Eng) పట్టాలకు సమానమగా గుర్తింపబడిన (A.M.I.E. Studentship Section A&B) పరీక్షలకు కావ్య విద్యార్థులకు, అనుభవముగల లెక్చరర్లు, ఇంజనీర్ల శిక్షణ ఇవ్వబడును. వ్యవసాయ శాస్త్రము మా విశిష్టత P.U.C, ఇంటర్ (లేక కాకినాడ సమానమైన పరీక్ష) B.A., B.Sc విద్యార్థులకు నేరుగా కాలంక్రమాన్ని, రెండు సంవత్సరముల కోర్సు. ఇంటర్, P.U.C లో M.P.C లో తప్పనిసరియుండవలయును. ప్రాక్టికల్ ట్రయినింగ్, అప్రెంటిస్‌షిప్ పిర్యాదులు గలవు. పాస్ కెట్టక్, అడ్మిషన్ ఫారములకు ఒక రూపాయి M.O పంపుడు. క్రాకినేటి సూర్యనారాయణరావు, ప్రిన్సిపాల్ C.E., A.M.I.E. (IND)
NVKR'S

ప్రతి చిటికిన ఆహ్లాదకరమైనదే!
శాస్త్రీయ పద్ధతులలో తయారగును.
అంబాళ్ ఆఫీసర్స్ ముక్కుపొడి
తయారు చేయువారు: శ్రీ అంబాళ్ & కంపెనీ, మద్రాసు-1.

కిర్లోస్కర్ డికార్టి కేటర్లు
• "కాపేల" చేతి డికార్టికేటర్
• "కల్యాణి" చేతి, విద్యుత్ డికార్టికేటర్
• "కల్యాణి" విద్యుత్ డికార్టికేటర్
• ఇంటి వాడుకలకు
• పరిశ్రమలకు
• మానే మిల్లులకు
క్రమమైన యంత్రపరికరము ఇందులో యుక్తిగా పరిశ్రమలో ముందడుగు వేయుట. అందువేత కృషిసాయపడ్డ కర్తలకు, పారిశ్రామికులకు కాలం డబ్బు పరిశ్రమలకు క్లోస్డ్ వర్కింగ్ కేర్లతో తుస్సు కొందురు. వారికి త్రివిధ అవసరములు గలవు-పనిమేగము, అదు కక్కువ, అధిక దిగుబడి.
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్: కిర్లోస్కర్ వాడి, దక్షిణ సరాం
ఆంధ్రప్రదేశ్ ప్రధాన నగరంలోని డిపో సేల్సు ఆఫీసు: మెసర్స్ కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, మర్గాథవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు.

ఎట్లు, ఎందుచేత
'అనాసిన్'
అందలి నాలుగు మందులవల్ల
తలనొప్పులు, జలుబులు, జ్వరము, వీటికి చాలామంచిది
"అనాసిన్" పైన్యాని మరికొన్ని మరియు కొన్ని మందులున్నవి. — ప్రతిటీ ప్రత్యేక గుణముతో అతి వేగమైన, అతి సురక్షితమైన, అతి పూర్తియైన రూపు నుండి మాత్రలలో నున్నవి.
1. "అనాసిన్" తలనొప్పులు, జలుబులు, కండ నొప్పి, ఫ్లూ నొప్పులు, పళ్ల నొప్పులు వారికి అతి శీఘ్రముగా పనిచేయుచున్నవి.
2. "అనాసిన్" పరకడుపు నొప్పులు, అజీర్ణము అతి సులభముగా నిగ్రహించవలెయును.
3. "అనాసిన్" జ్వరము, ఫ్లూ జ్వరము వంటి జ్వరములకు అతి త్వరగా యదార్థకరి చెయ్యగలదు. వైద్య పరిశోధనల బట్టి నిర్ధారణ చేయబడినది.
WILL NOT UPSET THE STOMACH — DOES NOT HARM THE HEART — ANACIN TABLETS
'అనాసిన్' కంటె అతివేగముగా మరేదీ చర్య జరుపదు
Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

శిక్షపడినవారి బర్తరఫ్: తాత్కాలిక సిబ్బంది తొలగింపు

సమెలో పాల్గొన్నవారిపై ప్రభుత్వ చర్యలు

అలహాబాద్, జూలై 14: ఉత్తర ప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ ఆఫీసు సిబ్బంది 188 మందిని సమ్మె చేస్తున్నందుకు ఉద్యోగాలనుంచి సస్పెండు చేశారు. 68 మంది తాత్కాలికోద్యోగులను తొలగించివేశారు.

కాన్పూరులో తంతితపాలా శాఖకు చెందిన 5 గురు గుమాస్తాలనూ, 50 మంది పోస్టు జవానులను నిన్న పని మానివేసినందుకు సస్పెండు చేశారు.

ఈ సిబ్బంది, పోలీసు కాల్పుల్లో మరణించిన తమతోటి కార్మికుల విషయంలో సంతాపసభ జరపటానికి అనుమతి కోరారట. అట్లా అనలు ఎవరైనా మృతి చెందారేమో పత్రికావార్తలేమి గానీ, ఇతర సౌఖ్యాన్నిగానీ మాపించవలసిందిగా అధికారులు కోరారట. దానిపై వీరు అపనిచేయక పని మానివేసి వెళ్ళిపోయారట.

కేరళలోని ఇరింజలకుడాలో నిన్న కార్టులోకితులు పొందిన తంతి తపాలా సిబ్బంది 6 గురిని అధికారులు బర్తరఫ్ చేశారు.

బెంగుళూరులో స్థానిక కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ జయరామ, దక్షిణ రైల్వేసిబ్బంది సంఘం కార్యదర్శి శ్రీ కె. ఎస్. సుందరరాజన్, కార్యాచరణసంఘం సభ్యుడు శ్రీ కె. వీరరాఘవులు ఈ ముగ్గురూ! భద్రుకాబ్ మేజస్ట్రేటు ఇచ్చాళ్ళ తలా మూడు నెలలు కఠినశిక్షలు తీర్చు విధించారు.

ఉద్యోగులలో వివేకోదయం

తిరుచిరాపల్లి, జూలై 14: అఖిల కారక తంత తపాలాశాఖ కేంద్ర కరగతి సిబ్బంది సంఘం కాలాపు జాతీయశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. ఎస్. పిళ్ళాయ్ సమ్మెను విరమించి, వెంటనే మళ్ళీ పనిలోకి పోవటానికి తమ నిశ్చయించినట్లు ప్రకటించారు. స్థానిక సమిష్టికార్యచరణసంఘంలో తమ సభ్యత్వానికి ఆయన రాజీనామా ఇచ్చారు.

ఇక్కడి ఆర్, ఎం. ఎస్. సిబ్బంది అంతా ఇచ్చాళ్ళ పనిలోకివచ్చారు. ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎ. శ్రీనివాసులునాయుడు ఈ శాఖ మూపరింటెండెంటుకు వ్రాసిన జాబులో సమ్మె తమకు ఇష్టంలేదని తెలిపారు. సంఘం అధ్యక్షుపదవికి ఆయన రాజీనామా కూడా ఇచ్చి, ఇచ్చాళ్ళ పనిలోకి వచ్చారు.

జబ్బుల్పూరులోని కౌరూరియా ఆర్డినెన్సు ఫాక్టరి సిబ్బంది సంఘం ఇచ్చాళ

గంటల పంచాంగం

కార్తవిదామ సం॥ ఆషాఢ బ॥ అష్టమి
1960 సం॥ జూలై 16 శనివారం
శ॥ అష్టమి మ. 1-27 అశ్వని రా. 3-44
వర్జ్యం రా. 10-37 ల 12-16 అమృ.
బ॥ నవమి జూలై 17 ఆదివారం
ఆ॥ నవమి మ. 1-42 భరణి రా. 4-1
వర్జ్యం మ. 12-51 ల 2-32 అమృ.

ఆంధ్రపత్రిక

ఒకరికేమని మొకరించిన
నకరక తుచ్ఛమగు నన్న మొకటుండ కగు ఆ
కొరంబు మన మేమనుని
మరాలుండు నకరుకర్మనకరుం బెల్లన్
(మహాభారతము)

కార్తవిదామ సం॥ ఆషాఢ బ॥ అష్టమి
శనివారం

వివేకోదయం

దేశఆర్థిక సామర్థ్యాన్నిగాని, జాతి భద్రతనుగాని పాటించకుండా నిర్ణీత కార్యక్రమం ప్రకారం 11-వ తేదీ అర్ధరాత్రి కంటి కేంద్ర ఉద్యోగులు ప్రారంభించిన సమ్మె పరిస్థితి మొన్నటి రెండు రోజులలోనే చిక్కబారిపోయింది. ప్రధాని శ్రీ నెహ్రూ, పంత్, పండా ప్రభృతులు చేసిన విజ్ఞప్తులను, చెప్పిన హితవాక్యాలను ఉద్యోగులు అసలేమీ పెట్టి సమ్మెకు ఉపక్రమించారు. ప్రభుత్వపైఖరిలో మార్పురానిదే, సమ్మె చాలించేది లేదని సిబ్బంది నాయకులు స్పష్టపరిచారు; సమ్మెను ముందు విరమించనిదే ఏవిధమైన చర్చలకు అవకాశం లేదని ప్రభుత్వం కూడా అంత స్పష్టంగానూ మొదటే చెప్పి వుండటం విశేషం. ఇంతకంటే స్పష్టీకరించడానికి ఏమీ లేదు. సమ్మెవల్ల కలిగే నష్టాలను, ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొనవలసి వచ్చింది. ప్రజల సౌకర్యాలకు ఆటంకం కలిగింది. ఇవన్నీ ఇక ఆపాలంటే ప్రభుత్వం తన వైఖరిని సవరించుకోవలసిందే (మహాభారతము)

సిబ్బంది నాయకులు, కార్యకర్తలను నిర్బంధించడంతో సమ్మెకు నాయకత్వమే లేకుండా పోయింది; దానితో ఆ సలు సమ్మె, దానికి ఆ సరాగా జరుగుతున్న 14-న జరిపిన సానుభూతి సమ్మె రెండూ నిరువయోగమైపోయినవి.

సమ్మె ఇక ఫలించబోదని గ్రహించిన పెద్దలు తమ ప్రతిష్ఠ దెబ్బతినకుండా బయటపడే మార్గాలు అన్వేషిస్తున్నారు. సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు నిలిపివేస్తే, సమ్మె విరమించేట్లు చూస్తామని మరతులు పెడుతున్నారు. ఆ నాలో చితంగా సమ్మెకు దిగిన సిబ్బంది విషయంలో కేంద్ర ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించవలసి వున్నమాట నిజమే అయినప్పటికీ, ఈ మరతులకు అంగీకరిస్తుందని మాత్రం చెప్పలేము.

బేషరతుగా ముందు సమ్మెను ఉపసంహరిస్తేగాని ఏ విధమైన రాయబారాలకు కేంద్రం సిద్ధపడకపోవచ్చు. ప్రతిష్ఠే ప్రధానమైతే కేంద్ర ప్రభుత్వానికి కూడా ప్రతిష్ఠ వున్నదని మరువకూడదు.

అందుచేత ప్రతిష్ఠకోసం పాకులాడకుండా కేంద్ర సిబ్బంది నాయకులు ఇప్పటికైనా వివేకాన్ని, యుక్తాయుక్తవిచక్షణను ఉపయోగించి తక్షణమే సమ్మె విరమించడం దేశానికి, తమకు కూడా శ్రేయస్కరమని గ్రహించాలి; తదనుగుణంగా వర్తిస్తారనే విశ్వసిస్తున్నాము.

సమ్మెదార్ల రాజీ బేరాలు

(1 వ పేజీ తరువాయి)

జాతీయ సమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్. ఆర్. దాసబాబా విజ్ఞప్తిచేశారు.

నాలుగు రైల్వేలలోను పరిస్థితి మెరుగయింది

తూర్పు, పశ్చిమ, కేంద్ర, ఆగ్నేయ రైల్వేలలో సమ్మె అల్లర్లు మరింత నీరసించి, పరిస్థితి మెరుగైందని రైల్వేబోర్డు ప్రతినిధి ఒకరు నేటి రాత్రి చెప్పారు.

బొంబాయి డివిజన్‌లో సబర్బన్ రైళ్లు పరిమితంగానే అయినా సరిగా పనికు వస్తున్నాయని, విక్టోరియా టెర్మినస్ వద్దనుండి మామూలుగా సాగుతున్నవని తెలిపారు. సీల్దా, హావుడా, అసన్సోల్, ధాన్‌బాద్, దినాపూరు, డివిజన్లలో పరిస్థితి చాలాబాగు పడిందని వివరించారు.

కేంద్ర మంత్రివర్గ సమావేశం

కేంద్ర మంత్రివర్గం నేడు ఒకగంట సేపు సమావేశమై పరిస్థితిని సమీక్షించింది. దక్షిణ రాష్ట్రాలకు అనుసంధానోద్యోగిగా నియమితులైన శ్రీ యస్. రంగనాథన్ పరిస్థితిని నివేదించారు. దక్షిణాదిన పరిస్థితి బాగయిందని, రోజురోజుకూ ఎక్కువమంది పనిలో చేరుతున్నారని, మొదట్లో చోటీ పోలీసు బందోబస్తు బాగానే ఏర్పాటుచేశారనీ శ్రీ రంగనాథన్ తెలిపారు, విశ్వాసపాత్రులయిన కార్మికులను పెద్ద ఎత్తున చెంపదెబ్బలు, దెబ్బగొట్టటం వంటివి జరగటంలేదని చెప్పారు. చాలారాష్ట్రాలు అర్డినెన్సు ద్వారా సంక్రమించిన అధికారాలను ఎంతో జాగ్రత్తగాను, సామరస్యభావంతోను వినియోగించాయన్నారు. మూకుమ్మడి అరెస్టులుచేయకుండా నిజమైన సమ్మెకారకులనే అరెస్టు చేశారని చెప్పారు.

శాంతి భద్రతలు

బొంబాయి, కలకత్తాలలో మినహా తతిమా జిల్లామంతటా సమ్మె పరిస్థితి బాగుపడిందని కేంద్రప్రభుత్వ కార్యదర్శి శ్రీ విష్ణుసాహాయ్ తెలిపారు. శాంతి భద్రతలుకూడా బాగానే కాపాడగలిగారని, నిన్న మూడు మాత్రమే విధ్వంసక సంఘటనలు జరిగాయని, తంతి, సమాచార విషయంలోమటుకు నాగపూరు సర్కిల్‌లో బిదు జరిగాయని చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీలకు మామూలుగా సరఫరా

గున్నపురాయి, బొగ్గు, ఇనుప ఖనిజము, మామూలుగానే భిలాయి, రూర్కెలా, జంషెడ్పూరులకు సరఫరా అవుతున్నవి. కాని దుర్గాపూరు, బర్నపూరులకుమాత్రం దారిలో అల్లర్ల వల్ల జరగటం లేదు.

బొంబాయి, పశ్చిమ బెంగాలు ఆర్. యం. యస్. మినహా తతిమా చోట్ల తంతి తపాలాశాఖలలో పరిస్థితి బాగవుతున్నది. రక్షణశాఖ కార్యాలయాలు, కేంద్రాలలో పదిహేనింట్లోమాత్రం నేడు సమ్మెకొద్దిగా జరిగింది. అదయినా సూటికి 20 నుంచి 50 శాతం కార్మికులను నిర్బంధించడంతో సమ్మెకు ఎక్కువగా పనిలేకుండా పోయింది; దానితో ఆ సలు సమ్మె, దానికి ఆ సరాగా జరుగుతున్న 14-న జరిపిన సానుభూతి సమ్మె రెండూ నిరువయోగమైపోయినవి.

సమ్మె ఇక ఫలించబోదని గ్రహించిన పెద్దలు తమ ప్రతిష్ఠ దెబ్బతినకుండా బయటపడే మార్గాలు అన్వేషిస్తున్నారు. సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు నిలిపివేస్తే, సమ్మె విరమించేట్లు చూస్తామని మరతులు పెడుతున్నారు. ఆ నాలో చితంగా సమ్మెకు దిగిన సిబ్బంది విషయంలో కేంద్ర ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించవలసి వున్నమాట నిజమే అయినప్పటికీ, ఈ మరతులకు అంగీకరిస్తుందని మాత్రం చెప్పలేము.

బేషరతుగా ముందు సమ్మెను ఉపసంహరిస్తేగాని ఏ విధమైన రాయబారాలకు కేంద్రం సిద్ధపడకపోవచ్చు. ప్రతిష్ఠే ప్రధానమైతే కేంద్ర ప్రభుత్వానికి కూడా ప్రతిష్ఠ వున్నదని మరువకూడదు.

అందుచేత ప్రతిష్ఠకోసం పాకులాడకుండా కేంద్ర సిబ్బంది నాయకులు ఇప్పటికైనా వివేకాన్ని, యుక్తాయుక్తవిచక్షణను ఉపయోగించి తక్షణమే సమ్మె విరమించడం దేశానికి, తమకు కూడా శ్రేయస్కరమని గ్రహించాలి; తదనుగుణంగా వర్తిస్తారనే విశ్వసిస్తున్నాము.

బంజరు భూముల పంపిణీ ఏర్పాట్లు

ఏ గ్రామంలో ఎంత విస్తీర్ణం లభించేదీ వివరాల సేకరణకు ప్రభుత్వం ఉత్తర్వు

హైదరాబాద్, జూలై 14: 'ఏ గ్రామంలో ఎంతెంత బంజరుభూమి వున్నదో వివరాలు వెంటనే సేకరించి సిద్ధముచేయాలనీ ఆ వివరాలు ప్రతి 15 రోజులకూ ఆ భూమిలో ఎంత భూమి పేదలకు పంచినదీ తెలియబర్చుతూ నివేదికలను స్థానిక తహశీల్దారు పంపాలనీ ప్రభుత్వము ఆదేశించినట్లు ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కుందెపాటి హనిరెడ్డి బంజరుభూముల పంపక సమస్యపై ప్రతిపాదించిన అనధికార తీర్మానముపై జరిగిన చర్చ సందర్భములో మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి ఈ సమస్యకు సంబంధించి ప్రభుత్వ విధానాన్ని వివరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: కాంగ్రెసు సభ్యుడు శ్రీ రేముల మూర్తయ్యగారితో సహా చాలామంది సభ్యులు రంగారెడ్డిగారి హయాములో పేదలకు భూములు లభిస్తాయని విశ్వసించారు. వారు న్యాయాన్ని గుర్తించి, తమ కోర్కెలకు సమ్మతి తెలిపారు. అల్లాగే అంటారు. స్వార్థితోకానం మని చేసేవారికి కాదు న్యాయమదోరకదు"

తరువాత రంగారెడ్డిగారు 1954నుండి నేటివరకు జారీఅయిన వివిధ సర్క్యులర్లను వివరించి, పేదలకు భూమి పంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. "శాసనం తమ చేతులలో తీసుకొని ప్రభుత్వ పుత్రిర్యులకు వ్యతిరేకముగా భూమి అన్యాయముగా స్వాధీనము చేసుకున్న కమ్యూనిస్టుల అనుయాయులను మాత్రము భూమినుండి తొలగించి తీరాల్సిందే నని ఇప్పుడు మరల స్పష్టం చేస్తున్నాను. మీరు అక్రమముగా ఆక్రమించుకొని పోతూవుంటే మేము వాటి నన్నింటినీ అమాంతం వుండాలా? అని ఆయన కమ్యూనిస్టులను సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వభూమి పంపక విధానాన్ని వీడించడమే ఆశయముగా పెట్టుకున్నారు కమ్యూనిస్టులు. వారి కార్యక్రమాలను సాగనీయము. ఇక కాంగ్రెసు సభ్యులుకూడా ఒక విషయము ఆలోచించాలి. ఎక్కడ కాంగ్రెసు కార్యకర్త నీతి, నిజాయితీ కలిగి వుంటాడో ఆయన అంటే కలెక్టరు కూడా భయపడతాడు. భీతి, నిజాయితీ లేనివాడు తప్పనిసరికూడా భయపడడు.

8 లక్షల ఎకరాల పంపిణీ

సంవత్సరములుగా బంజరుభూమి అంతటినీ పంపకము చేయాలని ప్రభుత్వము నిర్ణయించింది. ఇంతవరకు అందిన భోగట్టాబట్టి ఆంధ్రలో నాలుగు లక్షల యకరాలు, తెలంగాణాలో 4 లక్షల యకరాలు పేదలకు పంచబడాయి. కమ్యూనిస్టులు ఆంధ్రప్రాంతంలో 80 నుండి 40 లక్షల యకరాల బంజరు పంపిణీకి లభిస్తుందని అంటున్నారు. కాని కలెక్టర్ల సమావేశం జరిగినప్పుడు నేను వారిని అడిగితే ఆంధ్రప్రాంతంలో లక్ష యకరాలకంటే ఎక్కువ లభించదని వారితో చెప్పారు. ఏమైనా ఏ గ్రామంలో ఎంత బంజరు వున్నదో లెక్కలు తీయమని ప్రభుత్వము కలెక్టర్లను ఆదేశించినది. ఆ తరువాతికూడా స్థానిక తహశీల్దారు ప్రతి పదిహేనురోజులకు పంపక కార్యక్రమ వివరాల నివేదిక కాపీ ఒకటి సరాసరి నచివాలయానికి పంపాలనిఆదేశించాము. పంపక కార్యక్రమం అంతా సంవత్సరాంతములోగా పూర్తి చేయడానికి గాను అదనపు సిబ్బందినికూడా నియమించాము. ఈ విషయంలో మనవ్యప్రయత్నంమాత్రము కొరవడదని హామీ ఇస్తున్నాను.

తెలంగాణాలో అక్రమ ఆక్రమణలు

తెలంగాణాగ్రామాల్లో నూటికి పదివంతులు గైరాన్‌భూమి వుండాలనే నిబంధనను సడలించడముతో కమ్యూనిస్టుమిత్రులు అడ్డగోలుగా భూములను ఖబ్జా చేసుకొని అమాయకులను పురికొల్పారు. అల్లా అన్యాక్రాంతము చేసుకున్న భూములనుండి తొలగించడం అన్యాయమూ అని నేను ప్రశ్నిస్తున్నాను. ఎంతవరకు బంజరుభూమి పంపకములకూ అంతవరకు పంచుతాము. సర్వే కాని ప్రాంతాలలో అందాజుగా పంపక కార్యక్రమము చెట్టాలని, సర్వే తెలిసిన ఉద్యోగులనే నియమించుతున్నాము. అందువలన పొరబాటుపాలు విషయంలోకూడా ఇదే పద్ధతి అవలంబించుతాము. మొత్తము భూమి లెక్కలూ అవసరంతు అడ్డులు వుండాలని కేంద్రఆదేశము. అని సాధించడానికి క్రమేణా చర్యలు తీసుకోవాలి.

"ఆఖరుకు ఒకమాట చెప్పదలచుకున్నాను. రంగారెడ్డి పేదవారికి శత్రువుకాదు-మిత్రుడు. కమ్యూనిస్టులు ఈ మాట నమ్మను అంటే అది వారి కర్మ అని ఊరుకోవలసి వస్తుంది."

శ్రీ రంగారెడ్డి ప్రసంగం అనంతరం సభాపతి శ్రీ కాళేశ్వరరావు తీర్మానంపై చర్చను మళ్లీ అనధికార తీర్మానం సభలో చర్చకు కేటాయించినప్పుడు ఈ తీర్మానంపై చర్చ కొనసాగుతుందని అన్నారు. ఆ తరువాత సభ మర్నాటి ఉదయానికి వాయిదా పడింది.

అంతకుముందు చర్చలో కాంగ్రెసు ప్రతిపక్ష సభ్యులు బంజరుభూమి పంపకాన్ని త్వరితముగా పూర్తి చేయాలని అన్నారు.

శాసన సభ్యులపై రాజాజీ దూషణ

(1 వ పేజీ తరువాయి)

రాసు రచించిన 'కాన్‌స్టిటుయంట్ అసెంబ్లీ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా' అనే పుస్తకపు సంపుటి 586 పుటలలో వివిధమైన పదప్రయోగం. సభ్యుని హక్కులను భంగకరమా విమర్శించారు. ఫలానా అని సభ్యులపేర్లు పుదహరించవలసిన అవసరం లేదనికూడా వున్నది.

శ్రీ రాజాగోపాలాచారికూడా తమ దండఘర్ ప్రసంగంలో విధులనిర్వహణకు శాసనసభ్యుల అర్హత గురించి ప్రస్తావించామన్నారు. కనుక కమ్యూనిస్టులనా ఎవరికి అయన దూషణలు వర్తించకపోయినా, శాసనసభా సభ్యులుగా వారికి వర్తిస్తాయి.

మొత్తం ఎథను కించపరచడమే

కాంగ్రెసుపార్టీ బలం మొత్తం 502 మందిలో 284. ఇంతమందికి పేరుగుల్లు, పరిమాణ కాబడిలేనివారు, కైలాలో మార్పుతగినవారు, అయితే అసలు ఈ పద్ధతిలో ప్రజలకు గౌరవభావం వుండదు. కనుక మొత్తం సభ్యులనే కించపరచినట్లయింది.

శ్రీ రాజాగోపాలాచారి కాదు చేసిన పని బహిరంగ ప్రసంగం కాదన్నారు జవాబులో. దండఘర్ న్యాయవాదుల సంఘానికి సమాధానమట. ఇది నిలిచే వాదనకాదు. ఎందుకంటే విలేకరులను రానిచ్చారు. వార్త ప్రచురణ కానిచ్చారు.

ఈ విషయాన్ని ఆంధ్రశాసనసభ అసలు పరిశీలించటానికి పిల్లేదని ఆయన అభిప్రాయం. ఇందుకు ఆయనచెప్పే కారణాలు కాము మద్రాసు శాసనసభ్యులు చేసిన ప్రసంగం పంజాబ్‌లోనిది, కాని ఈ వాదన నిలవదనటానికి ఆధారం 1956 లో బిల్లుజ్ పత్రిక విషయంలో బొంబాయి హైకోర్టు ఇచ్చినతీర్పు.

ఇటువంటి పరిస్థితులనే లోకసభ సభాపతి తోసిపుచ్చారు గనుక ఆంధ్ర సభ్యులు తెచ్చిన దరఖాస్తు నిలవదని రాజాజీ వాదన. అయినా ధైర్యాదు చేసేందుకు ఆంధ్ర కాంగ్రెసు శాసనసభ్యులకుకూడా హక్కున్నది. రాజాజీ ప్రసంగం ప్రస్తుత కాంగ్రెసు శాసనసభ్యుల గౌరవాన్ని, పార్టీ ప్రతిష్ఠను కించపరచేదిగా వున్నది.

కనుక ఇలాంటి సమస్యేవచ్చింది. ప్రకాశంగారిని పడగొట్టినవారు దుష్టులని, వారికి తగుపాఠం చెప్పాలని అన్నట్లు అందులోవున్నది. ఆ ప్పుడు నేనే నిచ్చిన దూషణను శ్రీ గారు అచ్చున్న చేర్చాన్నారు. ఇంతకు పడగొట్టిన వారు ఫలానావని పేరుపెట్టి అనలేదు. అది అస్పష్టంగా వున్నది. పైగా ప్రకాశంగారు పడిపోవటం ఈ శాసనసభ వీర్పాటుముందే జరిగింది. ప్రస్తుత సభ, సభ్యుల హక్కులకు భంగం కలిగినట్లు తోస్తేగాని జాతిని పరిశీలించవలసిన అవసరంలేదు. అందుకనే జాతిని నేను, నిరాకరించాను.

శ్రీ దివిశాండయ్య కాంగ్రెసు పార్టీ కార్యదర్శి, కోఆప్టెడ్ సభ్యులు ఈవిధంగా వివరించారు. అని పదివారు. ప్రస్తుత కేసులో జాతికి సంబంధంలేదని తోచింది.

కనుక ఈ కలుగురుసభ్యులు కాళులు చేసిన పరిశ్రమ్ము ప్రయత్నంగా వున్నట్లు భావిస్తున్నాను. దీనిని పరిశీలించడానికి కాదు హక్కున్నది. పైగా శ్రీ రాజాగోపాలాచారి కాంగ్రెసు సభ్యుల హక్కులకు భంగకరంగా మాట్లాడాడానికి తన అధికారం కనుపిస్తున్నది. కాదనసభ హక్కులకుకూడా భంగకరమే.

ఉభయపాదపలా విరోధేనను ఈ నిర్ణయం చేశారు.

భారత వ్యాపారుల అరెస్టు

డాయ్ ప్రభుత్వచర్య: పన్నులుఎగవేసినట్లు ఆరోపణ

బాంగ్కాక్, జూలై 14: థాయ్ ప్రభుత్వ అధికారులు 14 మంది భారతీయులతో సహా 16 మంది వ్యాపారులను అరెస్టుచేసి పన్నులు ఎగవేసినట్లు వీరు ఆరోపించారు.

అరెస్టయినవారి లెక్కలు పుస్తకాలు ఇతర డాక్యుమెంట్లు స్వాధీనపరచుకోవడమైంది.

ఒక మూసను క్రింద చట్ట విరుద్ధంగా బంగారు వ్యాపారం చేస్తున్న 20 మంది అరెస్టయారు. తరువాత దేశమంతటా జరుగుతున్న వ్యాపారుల ఇళ్ళను జప్తు చేస్తున్నారు.

ప్రధాన మంత్రి శ్రీ సరిత్ తనారట్ "అరెస్టయినవారికి జామీను యివ్వకుండ చేయడమైందని" పత్రికా విలేఖరులతో నేటి ఉదయం చెప్పారు.

ప్రస్తుత థాయిలాండ్ విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ థనాత్ ఖరోమ్ థాయ్ భారత రాయబారికి "భారత వ్యాపారుల విషయంలో చట్టానికిలోబడి వ్యవహరిస్తామని" హామీ నిచ్చారు.

కలకత్తాలో తప్పతతిమ్మాచోట్ల సానుభూతి సమ్మె విఫలం

తంతితపాలా రైల్వేలుదాదాపు యథాప్రకారం నిర్వహణ

న్యూఢిల్లీ, జూలై 14: కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు సానుభూతి సూచకంగా సమ్మె చేయాలిందనే వామపక్షాల ట్రేడ్ యూనియనుల పిలుపు నందుకొని కలకత్తాలోని వివిధశాఖలలోని ఉద్యోగులు, కార్మికులు చేసిన సమ్మె ఫలితంగా నేడు కలకత్తా ప్రజా జీవనం తారుమారైంది. అయితే యీ సమ్మె ఒక్క కలకత్తాలో తప్ప దేశంలోని, బొంబాయితో సహా మరే యితర కేంద్రంలోనూ వామపక్షాలవారు ఆశించినంత ఫలితాన్ని సాధించలేకపోయింది.

బొంబాయి కలకత్తాలలో పెద్దరుగా చెదురుగా రాళ్లు రువ్వటం, సబర్బన్ రైల్వేస్టేషనువద్ద యింజను పట్టాలు తొలగటంకన్నా చెప్పుకోదగ్గ పెద్దసంఘటన లేవీ జరగలేదు.

గురువారం నాటికి మూడవరోజులో ప్రవేశించిన సమ్మె బొంబాయి, కలకత్తా తదితర కొద్దికేంద్రాలలోతప్ప నానాటికీ దిగజారిపోతున్నదనీ, పరిస్థితి బాగా మెరుగు అవుతున్నదనీ రాజధానికి వార్తలు వస్తున్నాయి.

కలకత్తాలో పరిస్థితి

కలకత్తా రేవులో ఉద్యోగులూ, కార్మికులు అంతా పనిలోకి వచ్చారనీ పని మామూలుగా సాగుతున్నదనీ రేవు అధికారి ఒకరు వెల్లడించారు.

సాధారణ సమ్మె ఫలితంగా విమానాశ్రయం కార్యక్రమానికి భంగం కలుగలేదని విమానాలన్నీ గంట. ప్రకారం నడుస్తున్నాయనీ తెలుస్తున్నది. విమానాశ్రయానికివచ్చే బస్సులను పోలీసు రక్షణతో నడుపుతున్నారు. సాధారణ సమ్మె ఫలితంగా అనేక కార్యాలయాలతోపాటు రిజర్వుబ్యాంకుప్రభుత్వ సచివాలయంకూడా తలుపులు తెరవబడివున్నా గుమాస్తాలు లేకపోవటంతో స్తంభించిపోయాయి. నగరంలో కళ్లా అత్యధిక సముద్రంగల డల్‌హౌసీ స్క్వేర్ ఎడారిప్రాంతంలా మారిపోయింది. పావులూ, స్కూళ్ళు మూసివేశారు. రాకపోకల సౌకర్యాలు లేనందున అనేక వ్యాపారసంస్థలు తెరచిన కొద్దిసేపట్లోనే మూతపడ్డాయి. జనపనార మిల్లులో కార్మికు లెవరూ పనిలోకి రాలేదు. సెంట్రల్ పోస్టాఫీసులో అకౌంటాంటు పదమూడు ప్రకారం నేడు ఉత్తరాల బట్వాడా ప్రారంభమైంది. కేబిల్ పునః ప్రారంభమైంది. కొద్దిసంఖ్యలో కేబిల్ వార్తలుబట్వాడా చేయబడ్డాయి.

పాట్నాలో

పాట్నాలోని బాంకు, యిన్సూరెన్సు ఉద్యోగులు 850 మంది నేడు తమ ఆఫీసులలో రెండుగంటలకాలం కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెకు సానుభూతి సూచకంగా తమ కలాలను క్రిందపెట్టారు. స్టేట్ బాంకు, రిజర్వు బాంకు ఉద్యోగులమాత్రం యీ కలాలు క్రిందపెట్టే సమ్మెలో పాల్గొనలేదు.

మద్రాసు

పట్నంలోని వివిధ పారిశ్రామిక కేంద్రాలలో పరిస్థితి మామూలుగానే వుందని పోలీసు వర్గాలవారు అంటున్నారు. కార్పొరేషన్‌లో పనిచేస్తున్న 589 మందిలో సూ 399 మంది సానుభూతి సమ్మెలో పాల్గొన్నారని తెలుస్తున్నది.

మద్రాస్ నగరశివార్లలోవున్న తిరువత్తియూరు పారిశ్రామిక కేంద్రాలలోనూ, హిందుస్థాన్ రోలింగ్ మిల్సు, మూసీ యింజనీరింగ్ వర్క్సుపుగ, ఆశోక్ లాలాండు సెంట్రల్ గ్లాస్ వర్క్సు ఈస్ట్ ఏషియాటిక్ యింపీరియల్ టాబాకో మొదలైన కేంద్రాలలో కార్మికులు సంపూర్తిగా హాజరై చేశారు. బింకో, మెటల్ బాక్స్ అండ్ గణేశ్ అల్యూమినియమ్ ఫ్యాక్టరీలలో చాలామంది పనిలోకిపోలేదు. సమ్మెలో పాల్గొన్నవారి మొత్తం సంఖ్య 5000.

బకింగ్ హామ్ కర్నాటిక్ మిల్సు, డన్‌లప్ టైర్ ఫ్యాక్టరీ కార్మికులు ఈ సాధారణ సమ్మెలో పాల్గొనలేదు.

కోయంబత్తూరు పారిశ్రామిక కేంద్రాలలో దాదాపు 50 శాతం సాధారణ సమ్మె పిలుపు నందుకున్నారనీ జిల్లాలో వున్న 80 పారిశ్రామిక కర్మాగారాలలో 20 సంపూర్ణంగా పనిచేశాయనీ 10 అసలు పనిచేయలేదనీ మిగిలినవి కొద్ది మంది కార్మికులతో పని సాగిస్తున్నాయనీ అధికార వార్తలు తెలుపుతున్నారు.

తమిళనాడు హిందుమజ్దూర్ అధ్యక్షుడు చిన్నాదురై మాట్లాడుతూ జిల్లాలోని 67 మిల్లులలో సమ్మె సంపూర్ణంగా జయప్రదమైందనీ - సమ్మెలో నలభైవేలమంది కార్మికులు పాల్గొన్నారనీ అన్నారు.

కోయంబత్తూరులోని లైఫ్ యిన్సూరెన్సు ఉద్యోగులు 500 మంది సానుభూతి సమ్మెలో పాల్గొనగా 500 బాంకు ఉద్యోగులు ఒక గంటకాలం సానుభూతి సమ్మెలో పాల్గొన్నారు. స్టేట్ బాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొనలేదు.

మిక్కిమౌసూ మిత్రులూ — వాల్ డిస్నీ



లేఖలు

శ్రీకాకుళంలో అతివృష్టి: రాయలసీమలో అనావృష్టి

ఆర్యా, శ్రీకాకుళంజిల్లాలో నిర్విరామంగా వర్షాలు పడుతుండటం వల్ల నదులు, గెడ్డలు, చెరువులు నీటిబాధలు ఉధృతముగా పొంగి పొలాలనుండా ప్రవహించినందున పరిసరాలు పుళ్లి పోయినవి. కాని పేరు కనక నున్నగు తోలరి పంటలు పూర్తిగా పోయినందున రైతులు అపారనష్టానికి గురి అయినారు. వరదలు పొలాలపై ప్రవహించినందున గట్లు తెగినవి. కొన్ని పొలములు పేటుపేలినవి. ప్రత్యేకముగా వరవన్న పేట, పెర్కాల, పాతపట్నం, పోలాకి, ఇచ్ఛాపురంతాలూకాలు అపార నష్టానికి గురిఅయినవి. జాట్లు కాలము అతిక్రమించుచున్నది. రెండవ పాలి వరిని తినములు చేయుటకు కాలములేదు. పరకాల రైతులవద్ద విత్తనాలులేవు. ప్రభుత్వము వత్తిడి యీ తాలూకాల రైతులకు అవుసరమైన వారికి వరిని తినాలు సరఫరాచేయవలెను. వరదలవల్ల గట్లుతెగిన పొలాల మరమ్మత్తులకు రైతులకు అవుసరమైన ధనసహాయము చేయవలెను. పొలాలు పేటలువేసిన రైతుల పేటలుతీయించుకొనుటకు ఎకరాకు ప్రభుత్వము ఇచ్చుచున్న నూరు రూపాయలూ కాకినీసము అయుదు వందలుకు సెంటాలి. పెరిగిన కూలీలు రైతులకు కలుగకేయనియడల యీ సంవత్సరం జిల్లాలో పంటలు పెచ్చుతినును. వరదలవల్ల గండ్లుపడిన చెరువులు పానులు మరమ్మతుచేయించాలి. లెక్కలి - మిలియాంపుట్టు రోడ్డులో 6, 8 మైలు వద్ద రోడ్డు తెగినందువల్ల బండ్లు, బస్సులు వగైరా రాకపోకలకు అవాంతరము ఏర్పడినందున 25 మైళ్లు అదనంగా తిరిగి రావలసివచ్చినది, పెంటనే పదిరు రోడ్డు మరమ్మత్తు చేయించాలి. పెన్సెంటనే పై పాకర్యములు చేయించుటకు ప్రభుత్వము పూనుకొనవలసినదిగా కోరుచున్నాము.

కె. హరికృష్ణచౌదరి,
(జిల్లా స్వతంత్రపార్టీ కార్యదర్శి, శ్రీకాకుళం.)

* * *

గుత్తిలో వర్షాభావం

ఆర్యా! ఇప్పటివరకు ముంగారి చినుకులు పడనేలేదు. మేనెల ఆఖరులో యిసపలసిన విత్తులు యిది వరకు రైతులు నాగలిహుడ బయటపెట్టలేదు. కనీసము పరుసు కూడ కాపడడం లేదు. యీ గ్రామమందు చూచిన మంచినీటిబావి దుర్భరమైనది, పశువులకు గ్రాసము పూర్తిగా కరువైనది. తిండిగింజలులేక రైతులు నానాబాధలు పడుచున్నారు. నిత్యము రైతులు వర్షముకై దురు దురు చూచుచున్నారు. కూలీవారి చేసుకొను పీదప్రజల దుస్థితి, పేదగా చెప్పనక్కరలేదు కుటుంబాలతో సహాయ ఇతరప్రాంతములకు వలసపోతున్నారు. రోజు రోజుకు ప్రజల స్థితిగతులు మరింత తీవ్రమగుచున్నది. మిమ్ములరక్షించేవారి లేరా? అను నినాదములు ఏమూల చూచినా మారుమ్రోగుచున్నవి. గాన ప్రభుత్వము యిప్పటికైనా ప్రజల పరిస్థితి గడు రూపము దాల్చకముందే తీవ్రమైన చర్యలు గైకొనగలదని ఆశించుచున్నాను.

బండిచౌడప్ప
(సత్తి, అనంతపురం జిల్లా)

* * *

చిత్తూరుజిల్లాలో క్షామం

ఆర్యా, చిత్తూరు జిల్లా పరిస్థితులు చాల శోచనీయంగానున్న తరుణంలో ప్రకృతి శక్తులకుతోడు ప్రభుత్వ నిరాదరణకు గురియై అతి నికృష్ట పరిస్థితులు కలిగి బరాల సమితి గ్రామాలలోని ప్రజలు దారుణమైన క్షామానికి క్షోభించి పోతున్నారు. నాలుగు సంవత్సరాలుగా వర్షములులేక ప్రతియేడు పెట్టుపెరులు చేతి కందకపోగా నూతుల క్రింద మోటారులో చేస్తున్న మాగాణి పైరులు నీళ్లులేక నిలువునా ఎండిపోగా చేసిన అప్పులకు అసులు తాకట్టుపెట్టి త్రాగునీళ్ళకు నోచుకోలేక చేదబావుల వద్ద త్రొక్కిసలాడుతూ భవిష్యత్తుపై ఆశలులేక దయనీయమైన మొహాలతో నిరాశయుతమైన చూపులు కలిగి అలమటిస్తున్నది ప్రజ. దాదాపు సంవత్సరము నుండి పశువులకు మేతలేక జిల్లా చెలుపలి ప్రాంతాలనుంచి గడ్డిగాదం లారీలపై తెప్పిస్తున్నారు. మార్గంలో కొద్ది లారీలు గడ్డి తెస్తున్నవి. తృణమో పణమో కల్గిన రైతులకు పరవాలేదుగాని సన్నకారు రైతులు పశువుల నమ్ముకొని భుక్తికై పడరానిపాట్లు పడుతున్నారు. వ్యవసాయకూలీలు దినపస్తులు పడలేక నెల్లూరుప్రాంతాలకు వలసపోతున్నారు. తవణంపల్లె, బి.కొ.ల, పట్నం, పలమనేరు, దిగువమాగం, తిడకర, బ్రాహ్మణపల్లె, మొటకొంపల్లె, గ్రామాల పరిస్థితులు హృదయ విదారకంగా నున్నవి. మెట్టచేలను దుక్కిచేయడానికి పడ్డ కొద్దివర్షము తప్పితే మరల కురియకున్న ఆశలేకుండా వున్నది. ప్రభుత్వము వారు ఈ జిల్లా కంతటికీ రెండులక్షల రూపాయలు కనువుపనులకు కాంక్షన్ చేశారు. కాని అది ఏమాత్రము చాలదు కనువు నివారణకుగాను శాశ్వతమైన ఏర్పాట్లు చేయాలి.

కె. యస్. మహబూబ్,
(కార్యదర్శి, యువజనసంఘము, తవణంపల్లెపేట, చిత్తూరుజిల్లా)

గుంటూరు జిల్లాలో ఎరువుల పంపిణీ

ఆర్యా, యంత్రసాయంతో నీటి ప్రాంతంలో పొద్దులు ప్రారంభమైనవి. రైతులు రసాయనిక ఎరువుల కొరకు ఎదురుచూచుచూ, పిడుగుపాటు కొద్దీ జిల్లా పరిషత్ సెం. 2 స్టాండింగ్ కమిటీవారు చేసిన నిర్ణయమును విని నిర్వీర్యులయారు. యకరమ 1 కి 7.5 పౌనులు తీసుకొని రైతు యకరములో ఏ ప్రాంతానికి చేయాలి. యీ న



జట్లు జట్లుగా విహరించే వరాహాలు. వరాహాల విహారానికి మురికికంటలే అక్కరలేదు; వీధిలోనైనా అవి స్వతంత్రులే!

ఇదీ నేటి మన విజయవాడ

విజయవాడ — ఆంధ్రప్రదేశ్‌కు తలమానికంవంటి నగరాలలో రెండవది; జనాభా సుమారు 2½ లక్షలు; ప్రతిరోజూ వచ్చిపోయే జనం కనీసం 50 వేలు; దేశంలోని ప్రధాన రైల్వే కూడలులలో ఒకటి; ప్రముఖవ్యాపార కేంద్రం; పారిశ్రామికంగా దినదినాభివృద్ధి చెందుతోంది; వార్తాపత్రికలకు ఆలవాలం ఔతోంది; చలనచిత్ర వ్యాపార రంగానికికూడా ప్రధాన కేంద్రం. దేశంలోని పవిత్ర నదులలో ఒకటే అయిన కృష్ణను తనదిగా చేసుకొన్న పట్టణం. ఇంత ప్రముఖస్థానం ఆక్రమించిన నగరాన్ని ఎంతో సౌందర్యంగా రూపొందించుకొనడానికి ఐదులు ఆరోగ్య స్థావరంగా తయారు చేసుకొంటున్నాం. ఈ లోపాన్ని మనం సరిదిద్దుకోవాలి.

* * *

విజయవాడలో వరాహాలవీర విహారం. తిక్కున్నాయంటే, ఎవరికయినా మళ్ళయం కలుగవచ్చు నేమోకాని ఈ పట్టణవాసులకిది బాగా అనుభవమే. తేలు తిరి ఊళ్ళోకి అడుగు పెట్టకముందే, వరాహాలుస్వాగతం ఇస్తాయి. అంతేకాదు, మనం ఏ వీధిలోకి వెళ్లినా — చివరకు మెయిన్ రోడ్డు పైనడుస్తున్నా — వరాహాలు మనతో పాటే మనవెంటే ఉంటాయి! ఇక్కడిప్రజల దైనందిన జీవితంలో ఇవి కూడా పాలు పంచుకుంటున్నాయి. ఎవరైనా వరాహాలపై పరిశోధనజరిపి డాక్టరేట్ డిగ్రీ పొందదానికికూడా యిక్కడ వీలుంది. అప్పుడే పుట్టిన పిల్లల మెందలు ముసలి పందులవరకూ వీధులలో ఎప్పుడు అవసరమైతే అప్పుడు మనవద్దకు వస్తాయి. వీటిని దూరం దూరంగా ఉందుతున్నా, కొన్నిచోట్ల పలుబంధం పెట్టుకొనకపోయినా మనం మాత్రం అలా చేయలేకపోతూనే ఉంటాయి. వాటిని పెంపుడుగా మచ్చిక చేస్తే కుక్కలకూడా లేవా విశ్వాసంతో మన గృహాలకు కాపలా కాసేట్టు కూడా చేసుకోవచ్చు.

* * *

పట్టణంలో కొన్ని చాలామంచి పెద్దరోడ్లు ఉన్నాయే కాని అనుబంధపురోడ్లు, వీధులు అన్నీ నీటితోను, మురికితోను మునిగి ఉంటాయి. గాంధీనగరం, గవర్నరుపేట, లబ్బీపేట, సత్యనారాయణపురం మొదలైన హోటళ్లలో ఎక్కడికి వెళ్లినా, ఏరోడ్డుచూసినా పర్యంతమే కనపడుతుంది. దీనికితోడు వివిధ గృహాలనుండి వచ్చే మురికినీరుకూడ కాలువలలో ప్రవహించనని భీష్మిస్తుంది. మురికి అంటే మురికి నీటికి కూడా అసహ్యమేనేమో! రోడ్ల మీదుగానే అది ప్రవహిస్తుంది! ఇంకేముంది? అసలే అంతంత మాత్రంగా ఉన్న రోడ్లువరాహాలకు, పశువులకు, ఇతర క్రిమికీటకాలకు ఆలవాలం ఔతాయి. మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే — కొన్ని వీధులకు వీధులే మురికి కూపాలుగా ఉంటాయి. అందుకు ఉదాహరణగా ఏలూరు రోడ్డుకు అనుబంధపు వీధి చిత్రాన్ని చూస్తే చాలు.

కొన్ని ప్రాంతాలలోని వరాహాల ప్రవర్తన చూడ ముచ్చటగా ఉంటుంది. ఇందుకు తార్కాణంగా: రవీస్ కాల్వవద్ద విసెంట్ రోడ్డుకు ప్రక్క దుర్గా నర్సరీ ఉంది. దానికి ఇటుప కాలిబాట (ఫుట్‌పాత్) పై సుమారు 25 పందులు నిత్య నివాసం చేస్తుంటాయి. తెల్లవారుజామునే లేచి రవీస్ కాలువ గట్లను పరిశుభ్రం చేస్తాయి. 9-10 గంటల మధ్య బజారు చేసుకొనేందుకు వెళ్లి మూరగాయలు, పండ్లు మొదలైన వాటిని కరుచుకుని తమ స్థానంచేరి విశ్రాంతి తీసికొంటాయి. మళ్లీ మూడు గంటలనుంచి 7 వరకు బజారులో తిరుగుతాయి. బజారులో రద్దీని బట్టి పందుల సంఖ్య కూడా తగ్గుతూ వస్తుంటుంది. మన తోపాటే అవి తిరుగుతాయి. మనపై మరీ అభిమానం కలిగితే మనలను రాచుకుంటూ మోరలు ఎత్తి పలకరిస్తాయి. వీటి మధ్య బజారులో నడవడం, సైకిల్ త్రొక్కడం ఓ ఫీట్!

* * *

పట్టణంలో పదివేల పందులున్నట్లు అంచనా. ఇవి మురికి ఉంటే చోటనే కాకుండా, నుంచి రోడ్లపై కూడా తిరుగుతాయి. అయితే ఈ పట్టణవాసులకు వీటిని దూరం చేసుకొనడం యిష్టం లేదేమో అనిపిస్తుంది — పైవారు ఎవరికైనా. ఏమంటే, — మంచిరద్దీగా ఉంటే నిమెంటురోడ్డు ప్రక్కనే మురికి కూపాలుంటాయి. గవర్నరుపేటలో ప్రకాశం రోడ్డుకు ఒక ప్రక్కన ఉన్న దృశ్యంచూస్తే ఇది సులభంగా అర్థం ఔతుంది. ఏ పట్టణంలోనైనా మురికివాడలుంటాయి. అలాగే ఇక్కడా ఉన్నాయి. కాని ఈ పట్టణ ప్రత్యేకత ఏమంటే — పరిశుభ్రమైన పేటలలోని వీధులుకూడా మురికి పేటలుగానే ఉంటాయి.

* * *

పందులు పట్టణ ఆరోగ్యాన్ని చాలవరకు కాపాడుతున్నాయన్న వాదంకూడా ఉంది. పురపాలకసంఘానికి చెందిన ఆరోగ్యశాఖ తన విధులు నిర్వర్తించకపోవడంవల్ల వరాహాలు ఉండాలని చెప్పడంలో అర్థం లేదు. ఇలాంటి లోపాలను అధికారుల దృష్టికి తీసుకు రావలసిన విధి ప్రజలది. తమ పరిసరాల శుభ్రతను గురించి ఆ ప్రాంతం ప్రజలే పట్టించుకొనకపోతే ఇక పట్టణం ఏం బాగుపడుతుంది? ఈ పందులు మురికి కాల్వలలో చెలగాటం ఆడుతూండడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ఎంతో భంగం కలుగుతుంది. పురపాలక సంఘం మురికికాల్వలను బాగుచేసినా పందులకారణంగా, అవి ఉపయోగం కాకుండా పోతున్నాయి. పైగా ఈ కాల్వలలో చచ్చే క్రిమి సంహారక మందులుకూడా ఉపయోక్తం కాకపడం లేదనీ, మలేరియా వ్యాధి నివారణకు ఈ వరాహాలు పెద్ద అవరోధంగా ఉన్నాయనీ మధ్య ప్రత్యేకోద్యోగి తెలియజేశారు.

* * *

విజయవాడను అభివృద్ధి చేయాలంటే ఎంతయినా ఉంది. అసలే రద్దీ; దానిలో ఇరుకురోడ్లు బిగుంటురోడ్లు ఉదయం, సాయంకాలం ఎంత రద్దీగా ఉంటుందో ఊహించుకో వలసిందే. కాని అక్కడి కాలిబాటలపై పండ్ల, కూరగాయల దుకాణాలు ఎప్పుడూ ఉంటాయి. ఖాళీ రిక్షాలు వరుసలు తీర్చి రోడ్డుమధ్యలో కదలకుండా ఉంటాయి; వీటికి తోడు దుకాణాల ముందు కాపీ హోటళ్ళ ముందు రోడ్డుకు అడ్డంగా సైకిళ్ళు కలగపులగంగా, ఒకదానితో ఒకటి అసహ్యపడుతూ ఉంటాయి. ఇవన్నీచాలవేమోనన్నట్లు వరాహాల బాధ.

* * *

పరిస్థితుల దృష్ట్యా విజయవాడను సుందర నగరంగా రూపొందించటంలో ప్రప్రథమంగా వరాహాల బాధను తొలగించాలి; మురికి వీధులను బాగుచేయాలి. ఇంతవరకు ఎన్ని పురపాలక సంఘాలు మారినా ఈ విషయంలో చర్య తీసికొనక పోవడం విచారకరం. కాని ప్రత్యేకోద్యోగిగా వచ్చిన శ్రీ అజిత్ సింగ్ పట్టణాభివృద్ధిలో అధికంగా ఆసక్తి తీసుకొని కృషిచేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందారు. పార్టీల, వ్యక్తుల ప్రాబల్యాలకు అతీతంగా వ్యవహరిస్తూ పట్టణ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నారని మాట దక్కించుకొంటున్నారు. ఆయన నీటిసరఫరా సమస్య, కాలువ గట్లను ఖాళీచేయించడం, పార్కులను అభివృద్ధి పరచడం, రోడ్లను బాగుచేయడం వంటి కార్యక్రమాలతో పాటు వరాహాల విహారాన్ని కూడ అదుపులో పెట్టేందుకు ఒక పథకాన్ని రూపొందించి దానిని అమలు జరుపుతున్నారు. అందుచేత పందులకు లైసెన్సులు పొందాలని వాటి యజమానులకు పురపాలక సంఘం తెలియజేసింది. ఈ కార్యక్రమం పూర్తి అయితే ఈ పట్టణం పగం బాగుపడుతుంది. అయితే వరాహాలు విహారం మానివేసిన కొత్తలో చాలా మందికి తోచక పోవచ్చు. అతిపరిచయమైన, చన్నిహితమైన ఏదోవస్తువు పోయినట్లు, ఎవరో మిత్రులు వెళ్ళిపోయినట్లు అనిపించవచ్చు కూడా. కాని ఏం చేస్తాం? ఇలాంటి సత్కార్యాలు చేసే ఉద్యోగులకు ప్రభుత్వం అడ్డు తగలకుండా సహకారం యివ్వాలి, చేయాలి; అలా చేస్తుందనే పట్టణ ప్రజల విశ్వాసం.

ఏలూరు రోడ్డులో విజయటాకీస్ సమీపంగా ఉన్న ఒకవీధి దృశ్యం; పట్టణ పారిశుధ్య పరిస్థితికి నిదర్శనం.

'ఆంధ్రపత్రిక' ప్రతినిధి

బహిరంగ వీధులలో కాలిబాటలపై ప్రజాగమనానికి అవరోధం కల్పించే కూరగాయల, పండ్ల దుకాణాలు.



గవర్నరు పేటలో ప్రకాశం రోడ్డుకు ప్రక్కగా గోచరించే దృశ్యం ఇది మంచి వ్యాపార కేంద్రం.

పార్కులలో బిచ్చగాళ్ళ కుటుంబాల మకాం; ఏ పార్కుకు వెళ్లినా ఈ దృశ్యం తప్పదు.

క్యూబాలో స్థావరాలు

తాముకోరడం లేదని క్రుశ్చేవ్

మాస్కో, జూలై 18: పాశ్చాత్య రాజ్యాల సైనికస్థావరాలలో ఇతరదేశాలు జోక్యం కలుగజేసుకోరాదని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ భావించడం పై రష్యా పత్రికా ప్రతినిధి నొవిస్తోవ్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌ను ప్రశ్నించగా దక్షిణ అమెరికా రాజ్యాల జీవన్మరణ సమస్యలలో రష్యా ఆసక్తిచూపడం అమెరికాకు గుతరాము ఇష్టంలేనట్లు కనిపిస్తున్నదని రష్యా ప్రధాని జవాబిచ్చారు.

క్యూబాలో సైనికస్థావరాలు నెలకొల్పాలని రష్యా కోరుకున్నదని అమెరికా భావించడంలో హాస్యాస్పదమని శ్రీ క్రుశ్చేవ్ చెప్పారుకూడా.

పృథ్వీలో ఏ ప్రాంతాన్నయినా కొట్టగల రాకెట్‌లు రష్యాలోనే వున్నప్పుడు క్యూబాలో ప్రత్యేకంగా రష్యా రాకెట్ స్థావరాలు ఎందుకని క్యూబనులే ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు.

హైదరాబాదు, జులై 13: గుర్తింపు పొందిన పాఠశాలలో రెండేళ్ళకు తగ్గకుండా పనిచేసిన ఉపాధ్యాయులు ఆంధ్ర సారస్వత పరిషత్తువారి విశారద పర్టిఫికెట్టు కలిగివుంటే అట్టివారిని తెలంగాణాలో సెకండరీగ్రేడు శిక్షణకు తీసుకో వచ్చని ప్రభుత్వం వుత్తర్వు చేసింది.

న్యూయార్క్ ప్రత్తి మార్కెట్

న్యూయార్క్, జూలై 14: అక్టోబరు వాయిదా ధరలు ఈ వేళ ఇలా ఉన్నవి:

ప్రారంభ ధర	31.02
ముగింపు ధర	31.06

కావలెను

S.S.L.C. & P.U.C. పాస్ (or) ఫెయిల్ స్త్రీ, పురుషులకు, అసిస్టెంట్ స్టేషనుమాస్టర్లుగను, వైర్‌లెస్ మరియు టెలిఫోన్ ఆపరేటర్లుగను, టెలిగ్రఫీస్టులుగను, సిగ్నలర్సుగను ఉద్యోగములు చేయుటకు శిక్షణ యివ్వబడును. Prospectus కు 25 N.P. పంపవలయును.

A. T. & W. T. College, Pothurivarithota, Guntur-1.

కాన్‌టాబ్
గర్భనిరోధక
మాత్రలు
కుటుంబ నియంత్రణకు
వాడడం అతిసులభం
వైద్యుల సలహాప్రకారం వాడాలి

బిన్నీ & కో (మద్రాసు) లిమిటెడ్
వారి ప్రకటన
దక్షిణ ఇండియాలో
GOCKILLS'
కాకిల్స్‌వారి
రెయాన్-కార్డ్ వి-బెల్టులు
గట్టిగా అల్లిన మాలు మరియు హెయిర్ బెల్టింగులు లూమ్ బెల్టింగ్‌లు మరియు ఎండ్‌లెస్ బెల్టులు కన్వేయర్ మరియు ఎలివేటర్ బెల్టింగ్‌ల అమ్మకమునకు మేము
ది సైజింగ్ మెటీరియల్స్ కంపెనీ లిమిటెడ్
వారి సబ్ ఏజెంట్లుగా నియమింపబడితిమి
వ్యాపార వివరములు క్రింది మా బ్రాంచిలోగాక లిస్తాయి
కోయంబత్తూరు, సికింద్రాబాదు, విశాఖపట్టణము

మీ కలలు నిజముచేసుకొనుటకు పొదుపు చేయాలంటే...

పొదుపుచేసిన దిన్న మొత్తముల మీద కూడ 4% వైగా వడ్డీ వస్తుందని తెలుసుకొనుటకు మీరు సంతోషిస్తారు. దానికి మీరు చేయవలసినదల్లా తెలివిగా బ్యాంక్ ఆఫ్ బరోడా రేపు సర్టిఫికేట్లలో పెట్టుబడి పెట్టడమేను! రు. 88.75తో మీరు మూడు సంవత్సరముల తరువాత డబ్బును పొందగలిగే ఒక రు. 100 సర్టిఫికేటును కొనగలరు. 5 సంవత్సరముల సర్టిఫికేటును కొనుటకు రు. 81 మాత్రమే చాలును. అంటే వడ్డీ రేటు 4½% అవుతుందన్నమాట! మార్కెట్లు హెచ్చు తగ్గులతో నిమిత్తము లేకుండా ఈ హెచ్చు రేటు వడ్డీ వస్తుందని గ్యారంటీ కలదు.

స్వంత యిల్లు, పిల్లల చదువు, వివాహములు మరియు ప్రయాణము వంటి అవసరములకు మీరు నిలవచేసిన దిన్న మొత్తములతో బ్యాంక్ ఆఫ్ బరోడా సర్టిఫికేట్లను కొని ఎక్కువ లాభములను పొందుటకు పూర్తి వివరములు మరియు వివరణపైన రేపు మీ దగ్గరలోనున్న బ్యాంక్ ఆఫ్ బరోడా ఆఫీసులో మీకు విశ్వయముగా లభిస్తాయి!

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(1908 సంవత్సరాలో సంస్థాపితము)
హెడ్ ఆఫీసు బరోడా



ఇప్పుడు నిర్మించండి! కావలసినంత ఎసిసి సిమెంటు
ఏలూరు యందలి స్టాకిస్టులవద్ద క్రంటోల్ ధరలకే దొరుకుచున్నది

మీకు కావలసినంత సిమెంటును దిగువ సుదహరించబడిన ఏలూరు లందున్న స్టాకిస్టుల వద్దనుండిగాని లేదా ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ, ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 66-ఎ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ నుండి గాని మీరు కొన్పించుకోవచ్చును

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
ఏలూరులో మా రిజిస్టర్డ్ స్టాకిస్టులు

బి. శేషగిరి రావు,
ఏసిసి సిమెంటు స్టాకిస్టు, పవరుపేట, ఏలూరు.

చింతా వెంకటరత్నమాంబ,
ఏసిసి సిమెంటు స్టాకిస్టు, హెడ్ ఆఫీసు ఏలూరు.

బ్రాంచీలు: గుండుగొలను తాళ్ళపూడి, దివిలి, పత్తిపాడు, ఏలేశ్వరం, బూరుగుపూడి, వక్కపల్లి, ముమ్మిడివరం పల్లంకుర్రు అంబాజీపేట, ముక్కామల, మరియు కోత్తపేట

ది ఏలూరు ఐరన్ అండ్ సిమెంటు కంపెనీ,
శ్రీ కన్నయ్య విగ్రహం ఎదురుగా,
మెయిన్ బజారు, ఏలూరు.

రాధాకృష్ణ ట్రేడింగ్ కంపెనీ (రిజిష్టర్డు)
మెయిన్ బజారు, ఏలూరు, టెలిఫోను నెం. 42.
హెడ్ ఆఫీసు: ఏలూరు — సేల్స్ డిపోలు
(1) మునిసిపల్ ఆఫీసు దగ్గర
(2) కంభంపాటి కన్నయ్యపార్కుకు ఎదురుగా
బ్రాంచీలు: హనుమాన్ జంక్షన్ జంగారెడ్డిగూడెం, చింతలపూడి, మాజీవీడు, గన్నవరం.

* మీ ముఖ్య సమస్యను గురించిన్ని మీకు ఇంకనూ కావలసిన ఇతర పాంపేరిక, సమాచారము గురించిన్ని తగిన సంహాలు పొందుటకు "ది కాన్‌క్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 9, మౌంట్ రోడ్, మద్రాసు వ్రాయండి.

ESTA'S CMI 289. R.3. TEL

కాంగో ప్రధాని పై బెల్జియన్ దౌర్జన్యం

ముఖంమీద ముష్టి ప్రయోగం

లియోపాల్డ్‌విల్లీ, జులై 15: గతరాత్రి యిక్కడ విమానాశ్రయంలో ఆగ్రహంతో దాదాపు ఉన్మత్తులైన బెల్జియన్‌లు ఈ మధ్యనే బెల్జియమ్‌నుంచి దాస్యము నుండి విముక్తి పొందిన కాంగో ప్రధాని శ్రీ పాట్రిస్ లుముంబాను చుట్టుముట్టి దౌర్జన్యాలు సాగించారు. ఇక శ్వేతజాతీయుడు ఆ ఆఫ్రికన్ ముఖంపై ముష్టిప్రయోగించాడు. అయినా ప్రధాని శాంతం వహించి ఏమీ చెయ్యలేదు.

కాంగో వలసప్రాంతంగా వున్నప్పుడు ఆఫ్రికనులను వధించి ఇప్పుడు బెల్జియమ్ పౌరులను రక్షించడానికి రాజధానిలో ప్రవేశించిన బెల్జియమ్ సైనికులు ప్రధానిపై దుష్కృత్యాన్ని చూస్తూ వూరుకొన్నారు. జోక్యం కలిగించుకోలేదు. సైనికులు మరతుపాకులు చేతి ధరించారు.

శ్వేతజాతి ప్రదర్శకులు లుముంబా పై పేలితే "హంతకుడు" "హంతకుడు" అని కేకలు పెట్టారు.

కాంగో ప్రధాని, అధ్యక్షుడు, మరి ఆరుగురు ప్రయివేటు విమానంలో ఫ్లాన్సెవిల్లేకి పయనమైన సందర్భంలో పైప్రదర్శనలు జరిగినవి.

మొరాక్కో, అరబ్ రిపబ్లిక్‌ల సహాయం

రాబట్, జులై 15: కాంగో లో ఐక్యరాజ్యసమితి వినియోగానికి రెండు బెల్జియన్‌ల పై నౌకాన్ని మొరాక్కో యిస్తున్నట్లు దేశీయాంగమంత్రి లమారే నేడు తెలియజేశారు.

కాంగోకు ఆయుధాలతో సహాయపడేట్టి సహాయమైనా చెయ్యడానికి సంయుక్త అరబ్ రిపబ్లిక్ సిద్ధంగావున్నదని కెయిరోలో నిన్న ప్రభుత్వం ప్రకటించింది.

కటాంగా నాయకులలో ముసలం

దేశవిభక్తి పై వాదోపవాదాలు

ఎలిజబెత్‌విల్లీ, జులై 15: బెల్జియమ్ పాలననుంచి ఇటీవలవిముక్తిపొందిన కాంగో నుంచి విడిపోయిన కటాంగా స్వాతంత్ర్యం గురించి నిన్న పార్లమెంటులో తీవ్ర వాదోపవాదాలు జరిగి అల్లరులు మధ్య సభ వాయిదా పడింది.

కటాంగా కనీసం ప్రస్తుతానికైనా స్వతంత్రంగా వుండరాదని ప్రధాని కటంగాలో నిచాలామంది, ప్రతిపక్ష సభ్యులూ అభిప్రాయపడుతున్నారు.

కటంగా స్వతంత్ర దేశంగా వుండేందుకు ప్రధాని సాంబే తగుచర్యలు తీసుకొంటున్నారు.

దొంగరు. 100 ల నోట్లపై గుర్తులు

పోలీసు అధికారి వెల్లడి

కోయంబత్తూరు, జులై, 14: దొంగ వందరూపాయల నోట్ల ముద్రణ కేసును తర్యాప్తు చేస్తున్న పోలీసు సి. ఐ. డి. సూపరింటెండెంటు శ్రీ టి. టి. పి. అబ్దుల్లా చలామణీ అవుతున్న దొంగ నోట్లపెన ఎ-20, హెచ్-19, క్యు-12, క్యు-14, క్యు-16 గుర్తులుంటాయని తెలియజేశారు.

కేసుతో ప్రత్యక్ష సంబంధమున్నవారిని తప్ప దొంగనోట్లున్న మాత్రాన అమాయకులను ప్రాసిక్యూట్ చేయరనీ మంచి వందరూపాయల నోట్లను బ్యాంకులలో మార్చుకోవచ్చనీ చెప్పారు.

కోయంబత్తూరు దొంగనోట్ల ముద్రణ కేసులో అరెస్టయిన స్థానిక ఫోటోగ్రఫీ స్టుడియో యజమాని కె. బి. ఎస్. మణిని టవున్ సబ్ మేజిస్ట్రేట్ జులై 19 వరకు జైల్లో వుంచవలసిందిగ ఆదేశించారు.

జులై 5 న అరెస్టయిన మణి ఇంతవరకు పోలీసు కస్టడీలో ఉండినారు.

నర్సరీ స్కూల్ అధ్యాపకుల శిక్షణ

హైదరాబాద్‌లో కేంద్రం ఏర్పాటు

హైదరాబాద్, జులై 14: నర్సరీ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే నిమిత్తము హైదరాబాద్‌లో శిక్షణ పాఠశాలను ఏర్పాటు చేసే ఆలోచనవున్నదని విద్యామంత్రి చెప్పారు.

నేడు శాసన సభలో మరొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ తృతీయ ప్రణాళిక కాలంలో రాష్ట్రంలో ఒక బయలాజికల్ సంస్థను ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో రెండు పాలిటెక్నికల్ స్కూళ్లను ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు విద్యామంత్రి శ్రీ గున్నయ్యకు చెప్పారు. సికింద్రాబాద్‌లో జూనియర్ టెక్నికల్ పర్సాలు స్థాపనకు వుత్తరువులు జారీ అయినట్లు తెలియ చేశారు.

నానావతి కేసు

జూలై 18 న సుప్రీం కోర్టు విచారణ

న్యూఢిల్లీ, జులై 14: జులై 18న సుప్రీంకోర్టులో రాజ్యాంగ విషయాలు విచారించే న్యాయమూర్తులు నానావతి కేసును విచారిస్తారు. ఆ దినం సుప్రీం కోర్టు వేసవి శెలవులనంతరం తెరవబడుతుంది.

బొంబాయి హైకోర్టు విధించిన జీవితఖైదు శిక్షను ఆపుదలచేస్తూ నానావతిని నాకాదళానికి చెందిన జైలో వుంచవలసిందిగా బొంబాయి గవర్నరు చేసిన ఉత్తర్వు సుప్రీంకోర్టు అధికారాన్ని భంగపరుస్తున్నదా? లేదా అనే విషయాన్ని ఈ న్యాయమూర్తులు నిర్ణయించవలసి వుంది. ప్రేమ్ భగవాన్ దాస్ అహుజా ను (బొంబాయి వ్యాపారి) చంపినాడని ఆరోపించబడిన కమాండర్ నానావతి "గవర్నరు ఉత్తర్వుప్రకారం తాను నాకాదళ జైల్లో ఉండటంచేతి తను స్వేచ్ఛా వ్యక్తినికాదని విజ్ఞప్తి చేసుకున్నాడు. తనకు విధించిన జీవిత ఖైదు శిక్షపై అప్పీలు చేసుకునేందుకు ప్రత్యేక అనుమతి కోరుతూ అర్జీ దాఖలు చేశాడు. గనుక సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం తను శిక్షింపబడకుండ మినహాయించవలసిందిగ కోర్టుకు విజ్ఞప్తిచేశాడు.

మినహాయించవలసిందిగా నానావతి చేసిన విజ్ఞాపన రాజ్యాంగంలోని 161 నిబంధనక్రింద గవర్నరుకివ్వబడిన అధికారాల హద్దుపద్దుల గురించిన ముఖ్యమైన రాజ్యాంగసమస్యను లేవదీసిందని న్యాయమూర్తులు ఇంతికుముందు అభిప్రాయపడ్డారు. ఈసమస్యను రాజ్యాంగ విషయాలు విచారించే న్యాయమూర్తులకు వదలి వేస్తూ నానావతి ప్రత్యేక అనుమతికి పెట్టుకున్న అర్జీవిచారణను డివిజన్ బెంచి న్యాయమూర్తులు వాయిదా వేశారు.

విమల విడుదల

బండార్ నాయికే హత్యకేసు ముద్దాయి

కొలంబో, జులై 15: సీంహళం ప్రధాని బండార నాయికే హత్య కేసులో ముద్దాయి, మాజీమంత్రిని శ్రీమతి విమల విజయవర్ధనేను ఈకేసును విచారిస్తున్న కొలంబో చీఫ్ మేజిస్ట్రేటు నేడు విడుదలచేసారి.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు

హైదరాబాదు, జులై 15: పబ్లిక్ వర్క్సు శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్‌ను నాగార్జున సాగర్ ప్రాజెక్టు పరిపాలకుడుగా నియమించగలరని తెలుస్తున్నది.

సిబ్బంది సమ్మెలో విద్యార్థుల ప్రవేశం

సికింద్రాబాదు పరిస్థితి

హైదరాబాద్, జులై 15: విద్యార్థులు రంగంలోకి దిగటంతో సికింద్రాబాద్‌లో సమ్మె పరిస్థితిలో కొత్త మార్పు వచ్చింది. ముగ్గురు విద్యార్థులను అరెసు చేశారు.

హైదరాబాద్ సికిందరాబాద్ నగర పాలక సంఘాల విలీనమునకు అసమ్మతిగా నగరంలో హర్తాళ్ జరుగుతోంది. హోటళ్లు, సినిమాహాళ్లు, వ్యాపారసంస్థలను మూసివేశారు.

నగరంలోని పాఠశాలల విద్యార్థుల తరగతులను వదిలేసి ఊరేగింపులో చేరారు. సికింద్రాబాద్ విద్యార్థులసమితి సోమలిస్టు అనుకూలనాయకుల మాట విని విద్యార్థులు సమ్మెకు అనుకూలనినాదాలు సాగించారు.

ఊరేగింపులోని ఇద్దరు విద్యార్థులను నిర్బంధంలోకి తీసుకున్నారు. ఆ తరువాతి జరిగిన సభలో సమ్మెదార్ల పట్ల సానుభూతి తెలుపుతూ ఒకతీర్మానం చేశారు.

మద్రాసులో 750 మంది అరెస్టు

సమ్మె పరిస్థితి మెరుగు అవుతున్న సూచన

మద్రాసు, జులై 15: నగరంలో కేంద్రప్రభుత్వ కార్యాలయాలలోఇవాళ సిబ్బంది హాజరు కొంచెం మెరుగుగా వుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె సందర్భమున ఇంతవరకు నగరంలో 750 మంది అరెస్టు అయినారు.

జనరల్ పోస్టాఫీసు, ఆర్. యం. ఎస్. లో ఇవాళ హాజరు కొంచెం మందపడింది. కారణం ఇంకా తెలియటం లేదు.

నిన్న, మొన్న జరిగిన చర్యల సందర్భమున ఇవాళ రైలు పెట్టెల కర్మాగారంవద్ద 44 మందిని అరెసు చేశారు. మెడికల్ స్టోర్సువద్ద ఇద్దరు అరెస్టు అయ్యారు. కీల్పాకు పోస్టాఫీసువద్ద ఆరిగెనెన్సు సెక్షన్ (5) క్రింద శ్రీ త్యాగరాజన్ అనే వారిని అరెస్టు చేశారు.

ఇవాళ నగరంలో అన్ని పోస్టాఫీసుల లోనూ ప్రయివేటురిజిస్టరు వుత్తరాలను తీసుకోవటం ప్రారంభించారు. సేవింగ్స్ బ్యాంకు, పొదుపు పత్రాల లావాదేవీలుకూడా ప్రారంభించారు.

దాదాపు వంద పోస్టాఫీసులలో 56 వరకు సమ్మెకాలంలో పరిమితముగా పనిచేస్తున్నాయి.

బొంబాయిలో 500 మంది బర్తరఫ్

బొంబాయి, జులై 15: బొంబాయిలో కేంద్రప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బందిలో 500 మందిని తొలగిస్తూ నోటీసులు జారీ చేశారు. ఖాయపు ఉద్యోగులలో 175 మందిని సస్పెండు చేశారు.

ఇందుకు సంబంధించిన సమాచారం నగరవార్తా పత్రికలలో ప్రకటించారు. గోడలమీద నోటీసులు కూడా అంటించారు.

పనిలో చేరకపోతే క్రమశిక్షణ చర్య

నాగపూర్, జులై 15: 1960 జులైనెల 15 వ తేదీ సాయంత్రం మూడు గంటలలోగా తమతమ విధి నిర్వహణ స్థానాలలో చేరని సమ్మెదారు లందరిపెనా క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని సెంట్రల్ సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ ఒక పత్రికా ప్రకటన చేశారు.

బండి పటాలకు కాఖానా

ప్రభుత్వ ఆలోచన

హైదరాబాద్, జులై 14: ఉక్కు ఇనుము నుండి బండి పట్టాలు తయారు చేసే కాఖానా ఏర్పాటు గూర్చి ప్రభుత్వము వారు పరిశీలిస్తున్నట్లు వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

ఉక్కు ఇనుము కోటా సకాలంలో అందేటట్లు చూచుటకు డిల్లీకి ఒక ఉద్యోగిని పంపుతున్నట్లు తెలియజేశారు.

ఆంధ్రలో కేంద్ర సిబ్బంది సమ్మె దాదాపు సమాప్తి

రాష్ట్రం అంతటా పరిస్థితి మామూలు

స్థాయికి వచ్చినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, జులై 15: సికిందరాబాద్, భాగ్యనగరం, విశాఖపట్టణంలలోతప్ప రాష్ట్రంలో మిగతా అన్నిచోట్ల కేంద్ర ప్రభుత్వోద్యోగులు పనులలో చేరినట్లు, పరిస్థితి దాదాపు మామూలుకు వచ్చినట్లు సమాచారం అందిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేటి ఉదయం పత్రికా విలేఖరుల సమావేశంలో చెప్పారు.

నిన్న సాయంత్రం గం. 6 ల వరకు రాష్ట్రంలో మొత్తం 864 మంది ఉద్యోగులు అరెస్టు చేయబడ్డారు. వీరిలో 124 మంది రాజధానీ నగరానికి చెందినవారు. దౌర్జన్యం, విధ్వంసనంతో కూడిన సందర్భాలు చాలా తక్కువగా తిటలసించాయనీ, వీటికి ప్రాముఖ్యం ఏమీలేదనీ ముఖ్యమంత్రి వివరించారు.

మంత్రివర్గ ఉపసంఘం నేటి ఉదయం శాసనసభలోని ముఖ్యమంత్రి గదిలో సమావేశమై సమ్మె మూలంగా రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితిని సమీక్షించింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ సర్కిల్ పోస్టుమాస్టరు జనరల్ శ్రీ సేన్‌గుప్త, కేంద్రరైల్వే జనరల్ మేనేజరు, డివిజనల్ సూపరింటెండెంటు ప్రీయతులు ఖన్నా, రఫీ హైదరీ, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్, పోలీసు కమీషనర్ శ్రీ బి. ఎన్. కల్యాణ రామన్, జంటనగరాల పాలక సంఘాల అధ్యక్షులు, కమీషనర్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ కూడా హాజరయ్యారు.

రాష్ట్ర కార్మిక కాంగ్రెసు విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 15: కేంద్ర ప్రభుత్వోద్యోగుల కోరికలపై ఒక పరిష్కారానికి వచ్చేందుకు సంప్రదింపులు ప్రారంభించాలనీ, సమ్మె సందర్భంలో అరెస్టుచేసిన ఉద్యోగుల నాయకులను విడుదల చెయ్యాలనీ, నిన్న సాయంత్రం ప్రతాపగిరీశీ వద్ద ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘాల కాంగ్రెసు అధ్యర్యాన జరిగిన కార్మిక మహాసభ విజ్ఞప్తి చేసింది.

ఈ మహాసభను ఏర్పాటు చేయడానికి, ఊరేగింపు జరపడానికి కార్మిక కాంగ్రెసు అధికారుల అనుమతిపొందింది. 5000 మందికి పైగా కార్మికులు సీటిలో పాల్గొన్నారు. శాసన పరిషత్తు ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూం మొహిద్దీన్, శ్రీ కె. ఎల్. మహేంద్ర, తదితర కార్మిక నాయకులు ప్రసంగించారు.

శ్రీ మొహిద్దీన్ తమ ప్రసంగంలో ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సును విమర్శించారు. శాంతిభద్రతలను కాపాడటం అనే వంకతో ప్రభుత్వం అమాయక ప్రజలపై పోలీసులను ప్రయోగించకుండా ఉండగలదని ఆశిస్తున్నామన్నారు. కార్మికులు తమ ధ్యేయాన్ని చేరుకోగలిగేందుకు మాత్రమే ప్రభుత్వ దమన చర్యలు ఉపయోగపడుతవని ఆయన పేర్కొన్నారు.

గలాటా జరుగకుండా నిరోధించేందుకు ఊరేగింపువెంట పెద్ద పోలీసుదళం వెళ్ళింది. సభ జరుగుతున్నప్పుడుకూడా అక్కడే ఉన్నది.

సమ్మె పరిస్థితి

హైదరాబాదు, జులై 15: సమ్మె ప్రారంభమైన తరువాతి మూడవరోజున, రామ్నవ్యాప్తంగా మెయిల్, ఎక్స్‌ప్రెస్, పాసింజరు, గూడ్సురైళ్ళన్నింటినీ కేంద్ర, దక్షిణ రైల్వేలు యథాప్రకారం నడిపించాయని అధికార ప్రకటన తెల్పుతోంది.

విజయవాడ విభాగంలోని మొత్తం 14,500 మంది ఉద్యోగులలో 311మంది మినహా మిగతావారు అందరూ పనిలోకి వెళ్ళారు. గుంతకలు విభాగంలో దాదాపు అందరూ హాజరయ్యారు.

సికింద్రాబాదు విభాగంలో షెడ్ కార్మికులలో తప్ప, మిగతా సిబ్బందిలో హాజరయ్యే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ విభాగంలోని మొత్తం 27 వేల మంది ఉద్యోగులలో 21,560 మంది పనిలోకి వెళ్లారు. రయిల్వే సిబ్బంది నివసించే వాడలో పోలీసు బందోబస్తు తగినంతగా పెంచారు.

పోస్టుమాస్టర్ జనరల్ సర్కిల్‌లో సమ్మె పరిస్థితి మొత్తంమీద బాగుపడినట్లు అధికార ప్రకటన తెల్పుతోంది. సమ్మె ప్రారంభమైన తర్వాతి 2 వ రోజున 285 తపాలాకార్యాలయాలుపని చేస్తే, 3 వ రోజున 662 కార్యాలయాలు పనిచేశాయి. హాజరైన ఉద్యోగుల సంఖ్యకూడా పెరిగింది. పోస్టుమెన్ మాత్రం తగినంతమంది రాలేదు.

ఆర్. ఎం. ఎస్. శాఖలో పరిస్థితి కూడా మెరుగైంది. ఆదిలో పనిచేసిన ఆరు మెయిలు కార్యాలయాలకు మారుగా ఇప్పుడు 13 కార్యాలయాలు పనిచేస్తున్నాయి. త్వరలో మరికొన్ని కార్యాలయాలు పనిచేయగలవని తెలుస్తోంది. హైదరాబాదు – బెంగుళూరు, హైదరాబాదు-నిజామాబాదు, హైదరాబాదు-వాడి, హైదరాబాదు-విజయవాడ, విజయవాడ-మద్రాసు, మద్రాసు-విశాఖపట్టణం, విజయవాడ-కర్నూలు సెక్షన్లు పనిచేస్తున్నాయి, మద్రాసు, గుంతకల్లు, రేణిగుంట- పాకాల- ధర్మవరం సెక్షన్లలో అప్పుడే పని ప్రారంభిమైంది. గతి రెండు రోజులు సమ్మె చేసిన సార్టర్లలో పలువురు పనిలోకి వచ్చినందునే ఈ వివర్తాలు సాధ్యం అయ్యాయి.

కార్యాలయాలకు హాజరవుతున్న టెలిగ్రాఫిస్టుల సంఖ్య పెరుగుతోంది. తక్కువమంది ఉద్యోగులతో అన్ని తంతి కార్యాలయాలను తెరచి ఉంచినందువల్ల కలిగిన ఇబ్బంది ఇప్పుడు తొలగిపోయింది. టెలిఫోన్ ఎక్స్‌ఛేంజలలో పనివత్తిడి తగ్గింది. చాలామంది ఆపరేటర్లు పనిలోచేరారు. రేపు ఇంకా ఎక్కువమంది హాజరుకాగలరని ఆశిస్తున్నారు.

తాత్కాలిక సిబ్బందిని బర్తరఫ్ చేస్తూ పోస్టుమాస్టర్ జనరల్ చేసిన ప్రకటన తంతితపాలా సిబ్బందిలో సంచలనం కలిగించిందనీ, చాలామంది పనిలోకి వస్తున్నారనీ, అధికార ప్రకటన తెల్పుతోంది. ఇలా వస్తున్నవారిని క్షుణంగా ప్రశ్నించినమీదటనే పనిలో చేర్పుకు నేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. సమ్మెలో ప్రముఖమైన పాత్ర నిర్వహిస్తున్నవారిని ఉద్యోగాలలో చేరనివ్వటంలేదు.

అనంతపురం, శ్రీకాకుళం జిల్లాలలో పరిస్థితి చాలవరకు బాగుపడింది. సిబ్బందిలో అధిక సంఖ్యాకులు కార్యాలయాలకు హాజరవుతున్నారు. వివిధ తంతి కార్యాలయాలలో నిరంతరాయంగా పని జరుగుతోంది. విజయవాడ, విజయనగరం పట్టణాలలోని ఆర్. ఎం. ఎస్. సిబ్బంది పనిలోచేరారు. రాష్ట్రంమొత్తంమీద తంతి విభాగంలో నూటికి 50 మంది, టెలిఫోన్ విభాగంలో నూటికి 80 మంది హాజరవుతున్నారు.

రాజధానీ నగరంలోని సైఫాబాదు టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ ఉద్యోగులు అసలు సమ్మె చేయలేదు. సికింద్రాబాదు టెలిఫోన్ ఎక్స్‌ఛేంజిలో నూటికి 40 మంది హాజరవుతున్నారు.

రాష్ట్రంలో రైళ్ల రాకపోకలు యథావిధిగా జరుగుతున్నాయి. రాజమండ్రిలో సమ్మెచేసిన కొద్దిమంది రైల్వే కార్మికులు సమ్మెను ఉపసంహరించుకున్నారు. విజయవాడలో కొద్దిమంది కార్మికులు, గుమాస్తాలు సమ్మె చేస్తున్నారు. తాడేపల్లి, కృష్ణా కెనాల్ స్టేషన్ తాలూకా సిబ్బందిలో కూడా కొద్దిమంది సమ్మెలో పాల్గొంటున్నారు. వాల్టేరు రైల్వే యార్డులోను లోకోషెడ్‌లోను చాలా తక్కువమంది ఉద్యోగులు పనిలోకి రావటం లేదు. లాలాగూడా వర్క్‌షాప్‌లో హాజరవుతున్న వారి సంఖ్య ఇంకా తక్కువగానే ఉన్నది. సంచార సిబ్బందిలో నూటికి 40 మంది హాజరవుతున్నారు. మొత్తం 148 మంది డ్రైవర్లలో 126 మంది పనిచేస్తున్నారు.

హైదరాబాదులో సమ్మె ప్రభావం పౌర విమానశాఖపై ఎక్కువగా కనిపిస్తోంది. ఈ శాఖలో నూటికి 25 మంది మాత్రమే హాజరవుతున్నారు.

నెల్లూరు, ఖమ్మంమెట్టు, కరీంనగరం, అదిలాబాదు, చిత్తూరు, నల్లగొండ, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలలో సమ్మె జరగటంలేదు.

డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొందండి. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజ్ ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeopathic College. (AM) Jullunder City.

కాన్‌టాబ్
గర్భనిరోధక మాత్రలు
కుటుంబ నియంత్రణకు
అతి నమ్మకమైనవి
వైద్యుల సలహాప్రకారం వాడాలి
PST 54

సినిమానటులు

మీరు సినీకారులగాచేరి, సులభ మంచి కరుమానము పొందవలెనన్నచో నేడే నూప వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేకహిందీలోవ్రాయవలెను.
BOMBAY FILM SERVICE (A.P.M.) PHAGWARA (N.R)

తప్పక వాడండి
పరిమళపరిపూర్ణతకు
గూర్ఖహాన్
సెంట్స్, హెయిరాయిల్స్, క్రీమ్స్, టాల్కంపౌడర్
తయారు... ఎం. గోపాల్ సన్సు, కరీంగంజ్, సిలాట్

ఇప్పటికి అంతా చాలా బాగుగా వుంది!

సొరుగులు పట్టుకుపోయి తీయడంలో బాధంతా లేదు... వాగితాలు అన్నీ కలగాపులగంగా కలిసిపోవడంలేదు... పైళ్ళతో స్థలమంతా ఆక్రమించుకోవడంలేదు... కాగితాలు కనవడక చిర్రుబుర్రు లాడడంలేదు! అల్విన్ ఫైలింగ్ కేబినెట్‌లు స్థలం తక్కువలో ఎక్కువ వెసులుబాటు వుండేటట్టు అతి జాగ్రత్తగా తయారుచేయబడినవి. గాల్వనైజ్‌డ్ బాల్ బేరింగ్‌లతో ఎక్కడపడితే అక్కడే నిలిచేటట్టుగా తయారుచేయబడినందున డ్రాయర్లు మట్టుపుంటేనే సాఫీగా వెలుపలికి రావడం, అలా నెట్టగానే లోపలికి పోవడం జరుగుతుంది. కోరినవారికి కంప్రెసర్‌లతోగాని లేదా ఆధునికమైన నస్పెండింగ్ ఫైలింగ్ సిస్టమ్‌కు అనువుగా రెయిల్స్‌తోగాని ఏది కావాలంటే అది 2, 3 లేదా 4 డ్రాయర్లుగల కేబినెట్‌లు లభ్యం కాగలవు. అతి జాగ్రత్తగా ఎప్పుకోబడిన లోహంతో సాంకేతిక ప్రవీణులైన అల్విన్ పనివారలు రోనియోవారి సహాయ, సహకారాలతో పనిచేస్తూ వున్నందున, మా ఫైలింగ్ సామగ్రిలో అదనపు విశేషతలు అన్నీ కలవు.

మేరిమూనా దీర్ఘకాల మన్నిక
అల్విన్ H రోనియో లి.
ఫైలింగ్ ఏజంట్లు:
పి-13, మిషన్ రో ఎక్స్‌టెన్షన్ కలకత్తా-1
బ్రాంచీలు: బొంబాయి, దిల్లీ, మద్రాసు, హైదరాబాద్
హైదరాబాద్ అల్విన్ మెటల్ వర్క్స్ లి.
పనవ్‌నగర్, హైదరాబాద్-18.

కొత్త
Kolynos
SUPER WHITE DENTAL CREAM
చాలామంచి టూత్‌పేస్టు అని ప్రశంసించబడినది
వేలకొలదీ జనులు కొత్త కోలినోస్ సూపర్‌వైట్ చాలామంచి టూత్‌పేస్టు అని చెప్పుచున్నారు. వింతకాదు. ఎందుకనగా, అది పంచవత్సరాలతరబడిగా జరిపిన తీవ్రమైన పరిశోధనా ఫలితం.
కొత్త దివ్యమైన రుచి!
కొత్త తెల్ల ట్యూబ్!
3 చురుకైన శుభ్రపరచే పదార్థములు దీనికితోడు నురుగు!
చాలా పొదుపైనది! అరఅంగుళం మాత్రమే చాలును!
Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LIMITED

మీ బిడ్డ యీవిధంగా వుంటే
మేనర్స్ గ్రైప్ మిక్స్చర్ యిచ్చి
దానికి బదులుగా వచ్చే చిరునవ్వు చూచి ఆనందించండి
తల్లి తండ్రులకు మాచన
మేనర్స్ గ్రైప్ మిక్స్చర్ భారతదేశపు పిల్లల తత్వమునకు సరిపడు పద్ధతిలో తయారు చేయబడినది. బిడ్డ తయారు కాందిన మేనర్స్ గ్రైప్ మిక్స్చర్ ప్రత్యేకమైన రుచిని కలిగివుంటుంది.
GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

6 వ వారం
మోడరన్ థియేటర్స్ వారి
పూర్ణా రిలీజ్
అన్నాచెల్లెలు
దర్శకత్వం- విశ్వనాథ ఆచార్య
PRASADS

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad. Phone: Madras 2544 & 21747 Hyderabad: 5761